

ఏజెన్సీలో గిరిజనులు వేసుకున్న గుడిసెలకు పట్టాలి ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏజెన్సీలో గిరిజనులు వేసుకున్న గుడిసెలకు పట్టాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులతో కలిసి ఏటూర్‌నాగారం ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో వస్రాలో సర్వేనెంబర్ 109లో గిరిజనులు, ఇతర పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 109/ఈ/లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో 500 మంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. ఈ భూమిలో ఇద్దరు భూస్వాములు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, తప్పు డు రికార్డులతో తమ భూమి అంటూ బెదిరిస్తూ తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. గడిచిన 75 సంవత్సరాలలో ఏ భూస్వామి రెవెన్యూ రికార్డులో లేడని జూన్ 2022 ఇన్‌చార్జి పీఓ పేర్కొంటూ తీర్పు ఇచ్చినట్టు గుర్తు చేశారు ఏజెన్సీలో గుడిసెలు వేసుక్ను వారిక జీవో 58 ప్రకారం పట్టాలి ఇవ్వాలని గిరిజనులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన జేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, పాయం శారద, జి మ్మజ్యోతి, చాప పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 12 ఏప్రిల్ 2023

ములుగు పీఎస్ ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ- ములుగు

హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా 2023వ సంవత్సరానికి గాను ఉత్తమ పనితీరు కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించిన వివిధ జిల్లాలకు చెందిన పోలీస్ స్టేషన్లకు ర్యాంకులు ఇవ్వడం జరిగిందని, ఇందులో ములుగు జిల్లా తరపున జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పర్యవేక్షణ లో నడుస్తున్న ములుగు పోలీస్ స్టేషన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి స్థానాన్ని దక్కించుకుంది. ఉన్నత అధికారుల ద్వారా నిర్వహించబడిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా తరపున జిల్లా ఎస్పీ, అధికారులు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి సుభాష్ బాబు, సీఐ మేకల రంజిత్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కమ్యూనికేష న్ సిఐ రోహిత్, ఎస్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు

- తెలంగాణ అభివద్ధిని చూడలేకనే కుట్ర
- ఉపాధి హామీలో కేంద్రం కోతలు
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపట్ల జీర్ణించుకోలేని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తోందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. సీఎం కేసీఆర్, పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా మంగళవారం మండలంలోని రెండు ఎంపీటీసీ గ్రామాల పరిధి మల్లంపల్లి, బిఖ్యానాయక్ పెద్ద తండా, హటియ తండా, నారబోయిన గూడెం, వావిలాల కలిపి వావిలాలలో, ముత్తారం, వల్మిడి, సిరిసన్న గూడెం, కంబాలకుంట తండా కలిపి ముత్తారంలో నిర్వహించిన కార్యకర్తలే నా బలం ప్రజలే నా బలగం నినాదంతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆత్మీయ సమ్మేళనాల ఉమ్మడి జిల్లా ఇన్చార్జి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావుతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మాటాడారు. తెలంగాణలో 60 ఏండ్లుగా గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి జరగలేదని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివద్ధిని చూడలేకనే కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తూ దుష్ప్రచారాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని నీరుగారుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీలో కోతలు పెట్టడంతోపాటు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. చేస్తున్న పనులకు రెండుసార్లు ఫోటోలు తీయడంతో పాటు రెండు పూటలా సంతకాలకు తెరలేపిందని అన్నారు. ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసం ధానం చేయమని కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రధాని అంబానీలకు అప్పగించేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ లో అమలవుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు బిజెపి, కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని అన్నారు. తెలంగాణలో అమలు అవుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు, పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందే తప్ప నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయకుండా మొండికేయడంతో తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకించాల్సిన కాంగ్రెస్ బీజేపీకి వంత పాడుతుందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పాలకుర్తిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు సీఎం సుముఖంగా ఉన్నారని, టూరిజం ప్యాకేజీ లో పాలకుర్తి, వల్మిడి, బమ్మెర గ్రామాలను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. వల్మిడి ఆలయాన్ని యాదాద్రి తరహాలో, బమ్మెరను బాసర తరహాలో తీర్చి దిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను బీఆర్ఎస్‌కు కార్యకర్తలే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దంపతులను ప్రజలు ఆటపాటలతో, బతుకమ్మలతో, డప్పు వాయిద్యాలతో, కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ కృష్ణ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బీఆర్ఎస్ మండల నాయకులు దొంతమల్ల గణేష్, వీరమల్ల రాజు, ఆయా గ్రామాల సర్పంచులు గంట పద్మ భాస్కర్, మేడిద రజిత సమ్మన్న, కత్తి సైదులు, మహేందర్, వాలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చింతకింది ఉపేందర్, పంగ సైదులు, ఉప సర్పంచ్‌లు నీరటి సోమయ్య, కూనూరు కృష్ణమూర్తి ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్
- రైతు సంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరరావు

నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని పుల్లూరు, బుద్దారం రెవెన్యూ ప్రాంతాల మీదుగా సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం లో భూములు కోల్పోతున్న భూనిర్వసిత రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరరావు డిమాండ్ చేశారు. భూ నిర్వసిత రైతులకు నష్టపరహారాన్ని చెల్లించేంతవరకు మండలం లోని బుద్దారం ప్రాంతంలో రైల్వే మూడో లైన్ నిర్మాణ పనులు చేపట్టవద్దని బాధిత రైతులు మంగళవారం వారి వారి పంట భూములలో అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ నిర్వసితులకు ఎకరానికి రూ. 10లక్షల50వేలు నష్ట పరిహారం చెల్లిస్తామని మూడేండ్ల కిందట హామీ ఇచ్చి కొద్ది మందికి మాత్రమే ఇచ్చారన ఆవేదన వెలిబుచ్చారు. పంట చేనులలో పంటలు దెబ్బతినే విధంగా రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనులు చేస్తున్నారని నష్టపరిహారం చెల్లించాలని కోరినా బాధిత గిరిజన రైతులపై సంబంధిత కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. మూడు నెలల్లో పూర్తి నష్టపరిహారం చెల్లిస్తామన్న అధికారులు నేటికి ఇవ్వలేదన్నారు. నష్ట పరిహారం పూర్తి గా చెల్లించాకే పంటల భూములలో నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన హెచ్చరించారు. ఈ అందోళన లో పార్టీ జిల్లా, మండల నాయకులు భూక్య హరి, బి లోకేశ్వరావు, ఎస్ వెంకటేశ్వర్లు, బాధిత రైతులు వాంకుడోత్ తేజ్యా, నంద్యా.బి.రాందాస్, వి.మోహన్ పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు... విద్యార్థుల ఆనందం





నవతెలంగాణ -తాడ్వాయి

పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో తాడ్వాయి, మేడారం పరీక్ష సెంటర్‌లో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈనెల 3న ప్రారంభమైన పరీక్షలు మంగళవారం ముగిశాయి. పరీక్షలు ముగియడంతో పరీక్ష కేంద్రాల నుంచి బయటికి వచ్చిన విద్యార్థులు ఈలలు, కేకలతో ఆనందంతో సందడి చేశారు. వార్షిక పరీక్షల కోసం కొన్ని నెలల నుంచి పట్టుదలతో చదివి పరీక్షలు రాయడం జరిగిందని, నేటితో పరీక్షలు ముగియడంతో పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల, దూర ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు హాజరవుతున్న టెన్త్ విద్యార్థులు, నేటితో ముగిసిన అనంతరం ఎవరి ఇండ్లకు వారు తిరుగు ప్రయాణం చేశారు. పదో తరగతి పరీక్షా ఫలితాలు మే రెండో వారం తరువాత ప్రకటించనున్నారని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. పదవ తరగతి పరీక్షలు నేటితో విజయవంతంగా ముగిసిన అనంతరం విద్యార్థులతో మేడారం ఇంగ్లీష్ మీడియంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్య శాఖ అధికారి అల్లెం అప్పయ్య, మండల విద్యాశాఖ అధికారి సాంబయ్య అధ్యక్షతన విద్యార్థులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. పది పరీక్షలు పాస్ అయిన అనంతరం ఇంటర్ ఇడియట్ స్థాయి కీలకమన వారు అన్నారు. ఈ రెండు సంవత్సరాల విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందన్నారు. ఏ ఏ గ్రూపులు తీసుకొని చదివితే ఏఏ స్థాయికి వెళ్తారు, డాక్టరు, ఇంజనీరు, వివిధ ఉద్యోగాలు ఉన్నత స్థాయికి ఎలా ఎదుగుతారో మండల ప్రత్యేక అధికారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దత్తత గ్రామాల్లో ఆన్‌లైన్ సేవలు : సీఎండీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దత్తత గ్రామాల్లో ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) సిఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. మంగళవారం హన్మకొండలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఇ, సీనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్లు, తహసిల్దార్‌లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ దత్తత గ్రామాల్లో చేస్తున్న పనులను సమీక్షించాలని, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఉపయోగాలను వివరించాలన్నారు. రాని బకాయిల వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ చౌర్యం చేసిన కేసులు బుక్ చేయాలన్నారు. ఈ కేసులకు విధించిన కేసులకు జరిమాన విధించాలన్నారు. బిల్లింగ్ సరిగ్గా నిర్వహించాలన్నారు. రెవెన్యూ కలెక్షన్ 100 శాతం చేయాలన్నారు. వినియోగదారులతో ఇంటరాక్షన్ ఎల్లప్పుడు ఉండాలన్నారు. వినియోగదారులకు అందించే సేవలను తెలిపే పౌర సేవ పత్రాన్ని అన్ని విద్యుత్ కార్యాలయాల్లో విధిగా పెట్టాలన్నారు. అన్ని ట్రాన్స్‌ఫార్మర్ల మీద టోల్ ఫ్రీ నెంబర్ 18004250028 1912ను పెద్ద అక్షరాలతో రాయించాలన్నారు. స్టాండర్డ్ కెపాసిటర్‌లను వ్యవసాయ బావుల వద్ద పెట్టించేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డి, పి అండ్ ఎంఎం బి వెంకటేశ్వర్‌రావు, కమర్షియల్ డైరెక్టర్ పి సంధ్యారాణి, ఫైనాన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి తిరుపతిరెడ్డి, సిజిఎంలు టి సదర్‌లాల్, బి అశోక్‌కుమార్, వి మోహన్‌రావు, మధుసూదన్, కెఎన్ గుట్ట, కిషన్, భీకంసింగ్, రవీంద్రనాథ్, జిఎంలు, ఎస్ఇలు, ఎస్ఏటలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే...

- మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కట్ల నర్సింహచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదన్నదని విమర్శించారు. భద్రాచలం నియోజకవర్గంలో మతోన్మాద బీజేపీ రాకుండా అడ్డుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోడుసాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులందరికి పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు రెండు పడకల ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, మండల ఇన్‌చార్జి బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా నాయకులు వంకా రాములు, గ్యానం వాసు, కంటెం సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఆంగ్ల భాష పరిజ్ఞానం అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆధునిక కాలంలో ఆంగ్ల భాష ప్రాముఖ్యత పెరిగిపోతుందని, విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి ఆంగ్ల భాష పరిజ్ఞానం అత్యంత కీలకమని అది అందే దిశగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన ఈఎల్‌ఎఫ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. చెన్నైకు చెందిన దిశ ఫౌండేషన్ వారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థులకు ప్రత్యేకంగా ఆంగ్లభాష పరిజ్ఞానం పెంపొందించేందుకు 80 రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించడం ప్రశంసనీయమని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేసుకొని ముందస్తుగా 11 ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల భాష పై శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. దిశా ఫౌండేషన్ వారి సహకారంతో వచ్చే జూన్ నుంచి జిల్లాలోని మరో 50 ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల భాష, గణిత శాస్త్ర పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తామని అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ సహకారంతో జిల్లాలోని 20 ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ టివిలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేసే దిశగా వివిధ కార్పొరేట్ సంస్థలతో చర్చలు జరుపుతున్నామని అన్నారు. దిశా ఫౌండేషన్ అందించే ప్రత్యేక శిక్షణ విజయవంతం కావడంలో స్థానిక ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పర్యటించిన సమయంలో విద్యాశాఖ మంత్రి డిజిటల్ క్లాస్ రూమ్‌ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. ప్రాథమిక విద్యలో మన జిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించిందని, విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాలు సైతం ఆంగ్లంలో తెలుగులో రెండు భాషల్లో ఉండే విధంగా తయారు చేస్తున్నారని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పిల్లలు నేర్చుకున్న ఇంగ్లీష్ పై, స్పీచ్, సాంగ్స్, గీతాలు, తదితర ప్రదర్శన తిలకించి పిల్లలకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధి ఐశ్వర్య మంజు, విద్యాశాఖ అధికారులు కిషన్‌రావు, దేవా, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆరాధ్యుడు జ్యోతిరావు పూలే

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ - హన్మకొండ

సమాజంలో వెనుకబడి ఉన్న బీసీల ఆరాధ్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం పూలే జయంతిని పురస్కరించుకుని బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎడ్యుకేషనల్ కో ఆపరేటివ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని అంబేద్కర్ భవన్‌లో పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పూలే స్ఫూర్తితో జిల్లాలో రాజకీయంగా బీసీలకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రబోయే కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, నిర్వాహకులు రాజేష్, రామ్మూర్తి, తాళ్లపల్లి స్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు





పూలే పూలే ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకం

- జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

మహాత్మా జ్యోతిరావుపూలే నవతరానికి ఆదర్శప్రాయు డని, వారి ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పోలీసు అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం గర్వించే గొప్ప మహనీయుల్లో పూలే ఒకరన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని గుర్తు చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఉద్యమాలు నడిపి ఏనలేని కృషి చేశారని అన్నారు. స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి వారిని ప్రోత్సహిం చారని, మూఢ నమ్మకాలపై సమరశంఖం పూరించార న్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన పూలే ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రానున్న తరాలకు పూలే, సావిత్రి బాయిల జీవితం స్ఫూర్తినిస్తుందని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ వి శ్రీనివాసులు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పీ ఏ రాములు, భూపాలపల్లి సీఐ రాం నర్సింహరెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు జానీ నర్సింహులు, పెద్దన్న కుమార్, రాజేశ్వర్‌రావు, సంతోష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే

- జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ- ములుగు

మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాల యంలో మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి సం దర్భంగా అదనపు కలెక్టర్ వైవి గణేష్, డీఆర్ఓ రమాదేవితో కలసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు, సంఘసేవ కుడు, సమాజ శ్రేయస్సు కోసం, స్త్రీ విద్య అభివద్ధి కోసం అహర్నిశలు తపించిన గొప్ప వ్యక్తి మహత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయం

మహత్మ జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోనీ సంక్షేమ భవన్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతితో కలిసి మహత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మహత్మ జ్యోతిబాపూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్ మాట్లా డుతూ మహనీయులఆలో చనలు ఆచరించాలంటే అంద రూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ముందున్నారంటే దానికి కారణం మహత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగ తుల అభివృద్ధిశాఖ అధికారి లక్ష్మణ్, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్, సూపరిండెంట్లు విశ్వప్రసాద్, రాజ్ ప్రకాష్, రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, యువజన క్రీడల అధికారి పీవీ రమణాచారి, కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, బీసీ జాతీయ సంఘం జిల్లా కన్వీనర్ మురళీకష్ణ, బీసీ సంఘం అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి, జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆషాడపు దేవేందర్, సకల ఉద్యోగుల సంఘం నాయకులు గుల్ల గట్టు సంజీవ పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి పూలే

అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవ్యక్తి జ్యోతి రావుపూలే అని జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది స్థానిక నాయకులతో కలిసి జ్యోతిరావుపూలే జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిప్యూటీ సీఈఓ రమాదేవి, బీఆర్ ఎస్ ములుగు మండల, పట్టణ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, చెన్న విజయ్, శ్రీధర్ వర్మ హజారి, నగేష్, సుధీర్, రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అండగా ఉంటుంది : దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తో కలిసి మంగళవారం మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వల్లేంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పోటు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



'రమణయ్య'కు డీఎంహెచ్‌ఓ, ఎంపీడీఓ పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ఇటీవల వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి గాయాల పాలైన విషయం విధితమే. అరెపల్లి ఎన్ఆర్ఎస్ హాస్పిటల్‌లో వైద్యం పొంది ఇంటికొచ్చిన రమణయ్య ను మండల కేంద్రంలో సొంత నివాసంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, తాడ్వాయి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కోకిల సారయ్య, తమ్మల సమ్మయ్య గౌడ్ మంగళవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. రమణయ్య అరోగ్య పరిస్తితి గురించి సంబంధిత డాక్టర్లను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని రమణయ్యకు ఏమీ భరోసా కల్పించారు.



బాలుడికి 'చేయూత' ఆర్థికసాయం

నవతెలంగాణ-వెంకటాపురం

అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న బాలుడికి వైద్య ఖర్చుల నిమిత్తం చేయూత స్వచ్ఛంధ సంస్థ ముందుకొచ్చి చేయూతనిచ్చింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పెంక వాగు గ్రామానికి చెందిన కుర్సం ముత్తయ్య శాంతమ్మ దంపతుల కుమారుడు దిలీప్ కొన్ని సంవత్సరాలుగా అంతుచిక్కని వ్యాధితో బాధపడుతుండగా మంగళవారం సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ దాతల సహకారంతో రూ.4000 ఆర్థిక సాయం అందజేశారు. జెడ్పీటీసీ పాయం రమణ వైద్యం కోసం ములుగు జిల్లా వైద్యాధికారితో మాట్లాడారు. బొదాపురం సర్పంచ్ సోడి రాధా, ఎంపీటీసీ రేగా బిక్షవతి, చిట్టెం మురళీకృష్ణ, గ్రామస్తులు రౌతు రాజి బాబు, సోడి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులుమ పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి వారి ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రానికి చెందిన మందాడి వీరారెడ్డికి రూ.7500, కన్నె సాంబయ్యకు రూ.26000, సింగిరెడ్డి కమలమ్మకు రూ.42000 దాసరి అశోక్‌కు రూ.12000 విలువైన చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, ఎస్‌సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము, పాలడుగు వెంకట కృష్ణ, పెండెం శ్రీకాంత్, జెట్టి సోమయ్య ఉపసర్పంచ్ బద్దం లింగా రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య సుక్య, చెరుకుల సురేష్, రామచంద్రపు, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి లారీ ఓనర్ల చేయూత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన బీరెల్లి విజేందర్ కుమారునికి గుండెకు స్టంటు పడగా ఆ కుటుంబానికి మంగళవారం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.30 వేలు అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితునికి సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు చేతుల మీదుగా ఆర్థక సాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. దాతలు ముందుకొచ్చి బాధితునికి సహాయం చేయాలని కోరారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం బస్టాండ్ ఆవరణలో మంగళవారం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా అఖిల భారత కిసాన్ మహాసభ జెండావిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అఖిలభారత కిసాన్ మహాసభ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి హాజరై జెండావిష్కరించి మాట్లాడారు. అఖిల భారత కిసాన్ మహాసభ 88 వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. రైతాంగ న్యాయమైన డిమాండ్ల సాధనకు 1936 ఏప్రిల్ 11న లక్నోలో మొదటిసారి మహాసభ జరపినట్లు తెలిపారు. బ్రిటిష్ వాళ్ళను దేశం నుంచి వెళ్ళగొట్టి భూస్వామి విధానాన్ని రద్దు చేస దున్నేవాడికే భూమి కల్పించడం కోసం నేటికి పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోందన్నారు. నాటి పోరాటాల స్ఫూర్తితో



జరిగిన ఢిల్లీ రైతాంగ పోరాటం కూడా ఒక చరిత్రే అన్నారు. మోదీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 380 రోజులు సుదీర్ఘంగా పోరాడితే ప్రభుత్వం దిగొచ్చి వాటిని వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలతోపాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని కోరారు. రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. 2020 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు రూ.3లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతు హక్కుల సాధనకు పోరాడుతున్న రైతు సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొండ రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ బాధ్యులు కడారి నాగరాజు, గుండు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, గ్రామ కమిటీ సభ్యుడు పల్లపురాజు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సిని రద్దు చేయాలి : యూత్ కాంగ్రెస్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-భూపాలపల్లి

టీఎస్‌పీఎస్‌సీని రద్దు చేయాల్సిందేనని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్తన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 30 లక్షల మందిని నిరుద్యోగులను అనాధలను చేస్తూ కల్వకుంట్ల తారకరామారావు ప్యాకేజీ కుట్రతో నిరుద్యోగుల జీవితాల్లో మన్ను పోశారని విమర్శించారు. కేటీఆర్ పిఏ ముఖ్య అనుచరులు మొత్తం టీఎస్పీఎస్సీ గ్రూప్స్ లీకేజీలో పాత్రధారులుగా ఉండి లీకేజీని ప్రోత్సహిస్తూ ప్యాకేజీలు తీసుకుంటూ విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



ఇళ్లను, కార్యాలయం భవిష్యత్తులో ఎక్కడికక్కడ ముట్టడిస్తామని ధ్వజమెత్తారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అన్నారు. చివరికి విద్యార్థుల జీవితాలకు సంబంధించిన పేపర్లు కూడా సంతలో పశువుల్లాగా అమ్ముకుంటూ కేసీఆర్ కుటుంబం సొమ్ము చేసుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తోట రంజిత్, కోసిక చరణ్, కిషోర్ పథ్విరాజ్,ప్రసాద్, అప్పల శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, చెంచుల మహేష్, వెంకీ, మనోజ్, సాయి కిరణ్, వైనాల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో డీపీఓ పర్యటన

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం ప్రతాపగిరి గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పర్యటించారు. గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం కోసంఎన్ఆర్ఐజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో పనులు చేయుటకు అటవీ శాఖ స్థలంలో అభ్యంతరం ఉన్నందున అటవీశాఖ అధికారులతో చర్చించి స్థలం మంజూరు కొరకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులకు అటవీశాఖ అధికారులకు సూచించారు. కాటారం గ్రామపంచాయతీ పరిధి శిఖం భూముల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నటు వచ్చిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిఖం భూమిని డీపీఓ పరిశీలించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు హద్దులు నిర్ణయించిన స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని పంచాయతీరాజ్



ఏఈ అశోక్, సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ సమ్మయ్య, తహసిల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఇరిగేషన్ ఏఈ రాజేష్, కార్యదర్శి ఉమాదేవి, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అడ్వాలపల్లిలో 'బలగం' చిత్ర పదర్శన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల పట్టణాల్లో కాకుండా పల్లెల్లో సైతం ప్రజాధారణ పొందుతూ అవశేషా జనాదరణ పొందుతున్న బలగం చిత్ర ప్రదర్శన ఇప్పటికే మండలంలో వల్లేంకుంట గ్రామంలో ప్రదర్శన జరిగింది. మంగళవారం అడ్వాలపల్లి గ్రామంలో సామహిక ప్రదర్శన నిర్వహించారు. చిత్రాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.చిత్రం చూస్తూ ప్రజలు ఉద్వేగానికి గురై కంటతడి పెట్టారు.సినిమాను సముహిహంగా ప్రజలు చూసేలా కృషి చేసిన యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

మున్నూరు కాపు సత్రం నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ- ములుగు



సమ్మక్క సారలమ్మ జాతర మేడారంలో మున్నూరు కాపు సంఘం సత్రం నిర్మించాలని సంకల్పంతో మున్నూరు కాపు సంఘం ములుగు జిల్లా కోఆర్డినేటర్ పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్డిగూడెం సమీపంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి చిన్న కుమారస్వామి పటేల్, రాష్ట్ర నాయకులు వంచనగిరి సమయ పటేల్, బండి రమేష్ పటేల్, రాష్ట్ర యువత నాయకులు కొరవి పరమేశ్వర్ పటేల్, తాడువాయి మండలాధ్యక్షులు కందుకూరి సమ్మయ్య పటేల్‌తో కలిసి స్థల పరిశీ లన చేపట్టారు. ముందుగా సమ్మక సాలమ్మను ద ర్శనం చేసుకుని మొక్కలు



చెల్లించారు. అనంతరం దేవయ్య పటేల్ మాట్లాడుతూ మేడారంలో సంఘం సత్రం నిర్మాణానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఆ భూమిని పరిశీలించామని అట్టి భూమి సంఘానికి బదలాయింపు కాగానే సత్ర నిర్మాణం చేపడతా మన్నారు. డైరెక్టర్లను ఏర్పాటు చేసి తొందరగా పూర్తి చేసేందుకు పని చేస్తామన్నారు. మున్నూరు కాపులంతా ముందుకు వచ్చి సత్రం నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, రెడ్డిగూడెం నర్లాపూర్, వెంగలాపూర్ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఈనెల 15న నిరుద్యోగ మార్చ్ : బీజేపీ

నవతెలంగాణ- ములుగు

ఈనెల 15న హనుమకొండ కేంద్రంగా జరిగే నిరుద్యోగ మార్చ్‌ను ములుగు జిల్లా నిరుద్యోగ యువత విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాల్లేకుండా చేసి, పరీక్ష పేపర్లు లీకేజీ లు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రం లో దాదాపు 20 నుంచి 30 లక్షల మంది ఎదురు చూస్తున్న తరుణంలో వారికి అండగా బీజేపీ నిరుద్యోగ మార్చ్ చేపడుతున్నదన్నారు. అసంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలమాతుల రవిద్రచారి, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవా రెడ్డి, జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి దొంతిరెడ్డి రవి రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జీనకాల క్రిష్ణాకర్



రావు, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిరుద్యోగులను దారుణంగా దగా చేసిందనీ బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యం లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈనెల 15న హనుమకొండలో జరిగే నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. మహబాద్ అసెంబ్లీ కో క న్వీనర్‌తక్కలపల్లి దేవేందర్‌రావు, కర్ర సాంబ శివారెడ్డి, రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జీపీ రికార్డులను జెడ్పీ సీఈఓ పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల

నవాబుపేట గ్రామ పంచాయతీ రికార్డులనుజెడ్పి సీఈవో రఘువరన్ మంగళవారం తనిఖీ చేశారు. అభివృద్ధి పనుల పట్ల ఆరా తీశారు. ఇందులో భాగంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి సుధా రత్నాకర్ రెడ్డి, కార్యదర్శి సుచరిత తదితరులు పాల్గొన్నారు.

23 లోగా ఆత్మీయ సమావేశాలు పూర్తి చేయాలి

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్



నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లోని మండల అధ్యక్షులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులతో పార్టీ పటిష్టత కోసం క్షేత్ర స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశాలు ఈనెల 23 లోగా పూర్తి చేసుకుని 25 వ తేదిన జరిగే జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశానికి హాజరు కావాలని, ములుగు జిల్లా అధ్యక్షుడు , జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలు నిర్ణిత తేది లోగా నిర్వహించని మండల అధ్యక్షులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో భాగంగా రానున్న విద్యా సంవత్సరంలో కళాశాలలో భారత రాష్ట్ర విద్యార్థి విభాగం పటిష్టతకు కృషి చేయాలని, విద్యార్థులను విద్యార్థి విభాగంలో చురుకైన పాత్ర పోషించేలా బీఆర్ఎస్‌లో భాగస్వాములను చేయాలని అన్నారు.

హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-గణపురం

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చాగర్తి లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలొ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బుర్ర రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్. భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఆర్ఎంపీ గా వైద్య సేవలు చేస్తూ ప్రజాసేవ చేస్తున్న సేవలను గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు వారు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూతురు రమణ, కర్నాకర్, సదర్ లాల్, కర్రు రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం

నవతెలంగాణ - కాటారం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నేడు బుధవారం ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కాటారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంత్రి మధు ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పౌరులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. నేడు ఉదయం 11 గంటలకు గారేపల్లిలోని ఆదర్శ గురుకుల విద్యాలయంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి మధు వివరించారు.

ఏప్రిల్ 25 నుంచి ఓపెన్ స్కూల్ పది,ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో 2022-23 అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఏప్రిల్ 25 నుండి పబ్లిక్ పరీక్షలు జరగనున్నట్లు మండల కేంద్రంలోని శాంతినికేతన్ ప్రధానోపాధ్యాయులు,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. వార్షిక పరీక్షలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత విద్యార్థులు శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని, సకాలంలో వచ్చి తీసుకెళ్లాలని సూచించారు. పూర్తి వివరాలకు 9949568522లో సంప్రదించొచ్చని తెలిపారు.



వడ్డెర సంఘం యూత్ అధ్యక్షుడిగా రాజు

నవతెలంగాణ-గణపురం

వడ్డెర సంఘం గణపురం మండల యూత్ అధ్యక్షుడిగా దండుగల రాజు ఎన్నికయ్యారు. జిల్లా యూత్ అధ్యక్షుడిగా మిరియాల ప్రశాంత్, భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా గంధం రవి ఎన్నికయ్యారు. భూపాలపల్లి జిల్లాలో గణపురం మండలం నుండి ఈ ముగ్గురికి అవకాశం దక్కినట్లు వారు తెలిపారు.

భద్రాచలం బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని

నవతెలంగాణ-వెంకటాపురం



బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెంకటాపురం మండ లానికి చెందిన ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణను రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర మంగళవారం నియమించారు. వెంకటాపురం - వాజేడు మండలాలతో పాటు భద్రాచలం నియోజకవర్గంలో సుపరిచితుడు అయిన బాలసాని నియామకం పట్ల వెంకటాపురం మండల అధ్యక్షులు గంపా రాంబాబు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



టీబీ పట్ల అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం ఎస్టీ కాలనీలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖఆధ్వర్యంలో టీబీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిలువఉన్న నీటిని పారపోశారు. ఈ కార్యక్రమంలో అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ మసు ఖలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు కనకదుర్గ, శైలజ, అంగన్వాడి టీచర్లు చంద్రిక శోభ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబుఆదేశాల మేరకు మంజూరైనట్లు మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటి రాజబాబు జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ ప్రకటనలో తెలిపారు. సూరారానికి చెందిన కోయల సప్నకు రూ.13,500, సయ్యద్ షఫీహమ్మద్(మహాదేవపూర్)కు రూ.30,000, శనిగరపు రాజిరెడ్డి(బొమ్మపూర్)కు రూ.24000, కాట్రేవుల నాగమణి(రాపల్లికోట) రూ.10,000, కల్లా మల్లయ్య(రాపల్లికోట)కు రూ.27,000, తోట సమ్మయ్య (మహాదేవపూర్)కు రూ.12000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్టు తెలిపారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని బ్రహ్మణపల్లికి చెందిన మహిళ బాడిశ పార్వతి(28) ఈనెల 4 నుంచి కనిపించకుండా అదృశ్యమైందని ఆమె భర్త బాడిశ నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తహెర్ బాబా తెలిపారు. 12 సంవత్సరాల క్రితం వారికి వివాహ జరిగిందని, ముగ్గురు పిల్లలున్నట్లు తెలిపారు. ఆచూకి తెలిసిన వారు మంగపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



'నరేందర్'కు అంబేద్కర్ సంఘం సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లోకి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కట్కూరి నరేందర్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి. అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లయ్య, బొడ్డు ప్రభాకర్, జెన్న యుగంధర్, రాజేందర్, రవీందర్, కుమార్, తిరుపతి, కటుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమ్మె విజయవంతం చేయాలి

కేటీపీపీలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

విద్యుత్తు ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. టిఎస్ పిఈ జేఏసీ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్, గవర్నమెంట్ తో జరిగిన చర్చల్లో విఫలమైనందున ఈ నెల 17న విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నామన్నారు. ఈ విషయంగా మేనేజ్మెంట్ కు సమ్మె నోటీసు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈనెల 13న ఏఎస్ ఆర్ గార్డెన్ కుందురుపల్లి లో సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్, హనుమకొండ, జనగామ, కేటీపీపీ, ములుగు, భూపాలపల్లి, విద్యుత్ ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల విద్యుత్ కేంద్రంలో మంగళవారం ఉత్పత్తి నిలిచిపోయింది. బైలర్ ట్యూబులు లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో బాయిలర్ ట్యూబులు లీకేజీ వల్ల ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

యాక్షన్ టీం కదలికలపై నిఘా..!

నవతెలంగాణ-మంగపేట

మండలంలో మావోయిస్టు యాక్షన్ టీం కదలికలపై నిఘా పెట్టినట్లు ఎస్సై తహెర్ బాబా ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించి మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో యాక్షన్ టీం సభ్యులతో కూడిన గోడ పోస్టర్లను అంటించి సమాచారం మాకు బహుమతి మీకు అంటూ ప్రచారం నిర్వహించారు. మావోయిస్టు యాక్షన్ సభ్యులైన కరుణాకర్, సుధాకర్, మహేందర్‌లను పోలీసులకు పట్టిచ్చినా ఎస్పీ ములుగు 8712670101, ఓఎస్డీ ములుగు 8712670101, ఏఎస్పీ ఏటూరునాగారం 8712670104, సీఐ ఏటూరునాగారం 8712670113, సీఐ వెంకటాపురం 8712670114, ఎస్సై మంగపేట 8712670092లకు సమాచారం అందించినా వారికి 5 నుండి 10 లక్షల బహుమతి అందజేస్తామని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహా సభలను జయద్రం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 25,26,27 తేదీల్లో ఆలేరులో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర రెండొవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాప్ రెడ్డి, నాయకులు గట్టికృష్ణ కోరారు. మంగళవారం నూడెమోక్రసీ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా ఆలేరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి రైతు కూలీ ప్రదర్శన ప్రారంభమవుతంని అనంతరం మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కే.అచ్యుత్ రామారావు అధ్యక్షతన కొనసాగుతుందని తెలిపారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదరి,ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రణదీర్ ముఖ్యవక్తలుగా ప్రసంగిస్తారన్నారు. మహాసభలను రైతు, కూలీలు జయప్రదం చేయాలని కోరారు.

సాంఘీక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే

వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావుపూలే అని కలెక్టర్ ప్రావీణ్యఅన్నారు. జ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోజుల్లో జ్యోతి భా పూలె చేసిన పోరాటాలే నేడు మహిళలు అన్నిరంగాల్లో అడుగు పెట్టడానికి దోహ దపడ్డాయన్నారు. ఎంద రో మహానుభావులు సమాజంలో రావలసిన మార్పుల కోసం ఎంతో కృషిచేశారని వాటన్నింటిని మనం గుర్తు పెట్టుకొని సమాజాభివృద్ధిలో మనవంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సమాజంలో సగభాగంగా ఉండే స్త్రీలు కూడా విద్యావంతులుకావాలని సంకల్పించిదానిని జ్యోతిబాపూలే ఆచరణలో చేసిచూపెట్టారని కలెక్ట ర్ తెలిపారు. ముందు తనభార్యనే పాఠశాలకు పంపి మహిళలందరూ విద్య నభ్యసించేలా ఆదర్శంగా నిలబడిన మహాత్మా జ్యోతి భాపూలె మనకుస్ఫూర్తిదాయాక మన్నారు. ఇదేస్ఫూర్తితో మనంకూడా ముందుకు సాగుతూ భవిష్యత్‌తరాలకు మంచిమెసేజ్‌ని అందించాలన్నారు. అనంతరం తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ బీసీ వర్గాలన్నీ కలిసి మెలిసి ఉంటేనే ఏదైనాసాధ్యమవుతుందన్నారు. ఆ రోజుల్లో వితంతు స్త్రీల కోసం అలాగే స్త్రీ విద్య కోసం పోరాడిన మహాత్మా జ్యోతిభా పూలె నుండి మనంఎన్నో నేర్చుకోవాలన్నారు. ఆనాడు వివిధ సమస్యలపైన వాళ్లు చేసిన పోరాటాల ఫలాలనే ఈరోజు మనం అనుభవిస్తున్నామన్నారు. మహానుభావుల ఆలోచన విధానము, పోరాట స్ఫూర్తి ని మనము పాటించాలన్నారు.అన్నీ కులాల అభివద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో విప్లవత్మక మార్పులు రావాలి అంటే అందరూ ఐక్యతగా ఉంటేనే సాధ్యమవుతుందని వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లుస్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవాత్స రెవెన్యూ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా నిలవాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్

జోరుగా బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు



నవతెలంగాణ-ఐనవోలు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఐనవోలు మండలం బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, హన్మకొండ జిల్లా జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ బాబు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమం, చేసిన అభివద్ధే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కేసీఆర్ నేతత్వంలో తెలంగాణ దేశంలోనే రోల్‌మాడల్‌గా నిలిచిందని కొనియాడారు. పున్నేల్ క్రాస్ రోడ్డు లోని సత్యంగార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు అతిథులకు డప్పు చప్పుల్లు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే 197జయంతిని పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది ఏళ్లక్రితం తెలంగాణ పల్లెలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు ఎలా ఉన్నాయో మన కళ్ళ ముందు కనిపిస్తుందని అన్నారు. నడి ఎండ కాలంలో కాలువలలో నిండుగా నీళ్ల ఎప్పుడన్నా పోయినయా. ఇంటింటికి నల్లా నీళు వచ్చినయా ప్రజలుఆలోచించాలని కోరారు. మూడు ఏళ్లలోనే కాళేశ్వరం పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలంచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

మిషన్ భగీరథపథకం ద్వారా ఇంటింటికి త్రాగు నీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని వెల్లడించారు. అందుకే దేశ ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అలాంటి గొప్పవిజన్ ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా ఉండడం మన అదష్టం అని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ చేస్తున్న నీతిమాలిన రాజకీయాలను తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదెండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కషి చేస్తున్నాని వెల్లడించారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తల కషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఇతర రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలకే పకులడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ వాళ్ళు రామాలయం కట్టడానికిచందాలు వసూలు చేశారు. మా నాయకుడు కేసీఆర్ ఒక్క పైసా ఎవరికి అడగకుండా యాదగిరిగుట్ట దేవాలయాన్ని కట్టారని గుర్తు చేశారు. అన్నిమతాలను గౌరవించే నాయకుడు కెసిఆర్ అని తెలంగాణ లో గతానికి ప్రస్తుతానికి వ్యత్యాసం చూస్తే అడుగడుగునా కన్పిస్తుంది అని తెలంగాణ రాష్ట్రానికి మరోసారి కేసీఆర్ నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్‌అలీ, ఎంపీపీ మార్నేనిమధుమతి, వైస్‌ఎంపీపీ తంపుల మోహన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : షీటీం ఎస్ఐ

నవతెలంగాణ-వరంగల్

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్వాతి అన్నారు. లాల్ బహదూర్ కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలపై షీటీమ్ అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలఅదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, విద్యార్థులు ఎవరి నుండైనా ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, మా షీటీమ్ మొబైల్ నంబర్స్ సిపి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి, చట్టరీత్యా చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయు లతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్‌రావు మాట్లాడుతూ నేటికాలంలో అమ్మాయిలు చాలాజాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫో న్‌నంబర్లను, ఫోటోలను షేర్‌చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్లుచెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ రాంరెడ్డి, కాలేజీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్స్ లలిత, శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.1 కోటితో పూలేభవన్ నైపుణ్య కేంద్రం

14 కులాలకు కమ్యూనిటీ భవనాలు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ / హనుమకొండ చౌరస్తా

కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారి స్మారకార్థం కోటి రూపాయల వ్యయంతో పూలే భవన్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అనంతరం సుశీల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అక్షరజ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని ఆయన కన్నకలలు సహకారం చేసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే కొనియాడారు. కుల, లింగ వివక్షతకు తావులేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీనవర్గాలు సామాజికంగా ఆర్థికంగాఅభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు.

మహిళలు చదువుకుంటేనే...

మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కషి చిరస్మరణీ యమని తెలిపారు. పూలే ఆశయాల సాధనలో భాగంగా సీఎం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతోకూడిన విద్యను అందిస్తున్నారని స్పష్టం చేసారు. బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. వెనుకబడిన వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. కోటి రూపాయల వ్యయంతో పూలె నైపుణ్య శిక్షణాభివద్ధి సంస్థ భవనాన్ని నిర్మించనున్నట్లు పూలె జయంతి వేడుకల్లో వేదికపైన ప్రకటించారు. ఇప్పటికే న్యూ శాయంపేట వద్ద స్థల ఎంపిక జరిగినట్లు తెలిపారు.



14 కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నట్లు, ఒక్కో భవన నిర్మాణానికి రూ.24 లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు వినయ్‌భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వాన్ని ఒప్పించిన దాస్యం వినయ్ భాస్కర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజ్ సారయ్య , కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొరేటర్లు, బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందరికీ ఇస్తాం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

అర్హులైన నిరుపేద లబ్ధిదారులందరికీ జీవో నెం.58 ద్వారా ఇళ్ల పట్టాలు అందిస్తామని స్లమ్‌దర్శన్ కార్యక్రమంలో భాగంగా సాయి నగర్ ను సందర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.మంగళవారం బాలసముద్రంలోని సాయినగర్‌లో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చీఫ్‌విప్ మాట్లాడుతూ యేళ్ల తరబడి ఇక్కడ నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని తెలుపుతూ ఈనెల 30 తారీకు వరకు జీవో నెంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. అర్హులైన నిరుపేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని వారికి ఇళ్లపట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటారని తెలుపుతూ గత పాలకులు ఇక్కడి ప్రజలను తరిమేయాలని చూశారని తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నాక వారికి సీఎం పెద్దపీట వేస్తున్నారని తెలుపుతూ పట్టాల కొరకు దళారులు ఎవరికీ డబ్బులు ఇవ్వాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ పనుల్లో కదలిక

'నవతెలంగాణ'కు స్పందన


నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దళిత కాలనీలో రూ.25 లక్షలతో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..! అనే కథనాన్ని 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పందించిన అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఎట్టకేలకు పనులు ప్రారంభించారు. ఎస్సీ కమ్యూనిటీ భవననిర్మాణ పనులుప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



విద్యతోనే వివక్ష నిర్మూలన సాధ్యం

కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

విద్యతోనే వివక్ష నిర్మూలన సాధ్యం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మనజ్మెంట్ సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ బిసి సెల్ సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన 197వ మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గొప్ప దార్శనికుడు, ప్రగతిశీల భావ వ్యక్తి మహాత్మాజ్యోతిరావు పులే అని కొనియాడారు. స్త్రీ విద్య నేటి భారతదేశ అవసరం అన్నారు, మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ ద్వార సమాజం లోని రుగ్మతల నిర్మూళనకు కృషి చేశారన్నారు. నేటి యువత ఆయను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లోరిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు, డీన్ ఆచార్య కే విజయబాబుతో పాటు విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి కష్ణమాచారి ప్రసంగించారు, అంతకుముందు దూర విద్యకేంద్ర ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పైపులైను పనులు ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు మిషన్ భగీరథ పైపులైను పనులను మంగళవారం స్థానిక ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ ప్రారంభించారు. గతంలో రోడ్డు విస్తరణ పనులలో భగీరథ పైపులైను ధ్వంసం కావడంతో, కాలనీవాసులు మిషన్ భగీరథ సిఈ, డిఈ, ఏఈ దష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి రాకుండా భగీరథ కొత్త పైపులైన్ వేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అల్లం రాజకోమురయ్యను ఆదేశించారు. అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పనులు చేపట్టగా ఉప సర్పంచ్ సుమన్ పాల్గొని పనులను ప్రారంభించారు. కాలనీలో జిపి నిధులతో చేపట్టనున్న పైపులైన్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఆపరేటర్ ప్రభాకర్, జిపి పంపు ఆపరేటర్ బత్తుల రమేష్ పాల్గొన్నారు.

దళిత కాలనీలకు మౌళిక వసతులు కల్పించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని దళిత కాలనీ అన్నిటికీ మౌలిక వసతులు కల్పించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయం సందర్భంగా రెండవ రోజు సైకిల్ యాత్ర పరకాలలో ప్రారంభమైంది అక్కడి నుండి రాజీపేట అంబేద్కర్ స్టాచ్ నుండి సిఎస్ఐ కాలనీ, మాదారం కాలనీలో ప్రయాణించిన తర్వాత అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ పరకాలలో వున్నా దళిత కాలనీలో సరైన మౌలిక వసతులు లేవు రోడ్లు గాని డ్రైనేజీలు గాని లేక దళితులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ప్రభుత్వం దళితవాడ లకు మౌలిక వసతులు కల్పించాలి అదేవిధంగా హనుమకొండ జిల్లాలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. రోజురోజుకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితుల పైన దాడులు హత్యలు,అత్యాచారాలు చేస్తుందని అదేవిధంగా మనుధర్మశాస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

కావున భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండాలని చెప్పడం జరిగింది పరకాల నుండి యాత్ర మొదలుకొని నర్సక్కపల్లి, రాయపర్తి, పులిగిల్ల, నడికుడ మండల కేంద్రం కు చేరుకుంది నడికుడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది జ్యోతిబాపూలే సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. స్త్రీ పురుష సమాన హక్కులకై లింగ సమానత్వం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడారు. తనభార్య అయిన మహాత్మా సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీ విద్యా హక్కుకై పోరాటాలు చేసి. స్త్రీల కోసం ప్రత్యేకపాఠశాల స్థాపించి స్త్రీలను విద్యావంతులు చేసిన ఘనుడు అని కొనియాడారు.

వితంతు వివాహాలను ప్రోత్సహించి. సతీసహగమ నానికి వ్యతిరేకంగా పోరాడారు. మహాత్మ జ్యోతిబాపూ పూలేను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తన గురువుగా స్వీకరించి ఆయనను ఆదర్శంగా తీసుకొని అనేక ఉద్యమాలు అంబేద్కర్ నిర్వహించారు. నేడు కేవీపీఎస్ కూడా ఆ మహనీయుల స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న సామాజిక. ఆర్థిక. లింగ వివక్షతలకు వ్యతిరేకంగా అనేకపోరాటాలు నిర్వహించేందుకు సమస్యలన్నీ ప్రత్యక్షంగా అధ్యయనం చేసేందుకు జిల్లా బైక్ యాత్ర చేపట్టిందని ఈ బైక్ యాత్రను అన్ని వర్గాల ప్రజలు. మేధావులు.

వివిధ ప్రజాసంఘాలు నైతిక మద్దతిచ్చి బలపరచవలసిందిగా కెవిపిఎస్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.


జనచైతన్య వేదిక బుద్ధభవన్

బీఆర్ భగవాన్‌దాస్ నేతృత్వంలో 1956లో నిర్మాణం

త్వరలోనే భవనం పునర్నిర్మాణం చేపడుతాం

దళితుల జీవితాల్లో అక్షరజ్యోతి వెలిగించింది

కుమార్‌పల్లి బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దళితుల విద్యాజ్యోతిగా, అభ్యుదయ కార్యకలాపాల వేదికగా, వామపక్ష ఉద్యమాల ఊపిరిగా గుర్తింపు పొందిన కుమార్‌పల్లి బుద్ధభవన్ పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ ప్రకటించింది. హన్మకొండ కుమార్ పల్లిలోని బుద్ధభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధులు మాట్లాడారు. జనచైతన్యమే లక్ష్యంగా, ప్రధానంగా వందలు, వేల ఏళ్లపాటు చదువుకు దూరమైన దళితులు బతుకుల్లో అక్షరజ్యోతిని వెలిగించి, చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాటాలు చేసిన ప్రముఖ కమ్యూనిస్టు నేత బీఆర్ భగవాన్‌దాస్ 1956లో బుద్ధభవన్ నిర్మాణం చేపట్టారని, ఎవ్వరినీ ఒక్కరూపాయ ఆశించకుండా శ్రామిక జన శ్రమదానంతో భవనం పూర్తిచేశారని తెలిపారు. ఈ బుద్ధభవనం నుంచి ఎందరో ఉన్నతస్థాయికి చేరుకున్నారని, అనేక ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్నారనిపేర్కొన్నారు. అలాగే డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, పాత్రికేయులుగా, క్రీడాకారులుగా, రాజకీయవేత్తలుగా ఎదిగారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఏప్రిల్14, 2023 సాయంత్రం 6:30 నిమిషాలకు భారీ ఎత్తున సభా కార్యక్రమాలు మరియు సాంస్కతిక కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమాలకు ఉత్సవ కమిటీని ఏర్పాటుచేశారు ఈ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా యాళ్ల సంజయ్‌కుమార్, సాదు వేణు, కోశాధికారిగా డాక్టర్ పీసరి లక్ష్మణ్‌లను నియమించారు అలాగే బీఆర్ భగవాన్‌దాస్ స్ఫూర్తిని కొనసాగించడానికి బుద్ధ భవన్ పునర్నిర్మాణం చేపట్టేందుకు పూనుకున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో అత్యంత అధునాత పద్ధతిలో ఈ ప్రాంత విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలకు ఉపయోగపడేలా నూతన భవనం నిర్మించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పాల్గొంటారని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈసమావేశంలో బుద్ధ భవన్ అభివద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యదర్శి వంగల సుదర్శన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కూనమల్ల జితేందర్ నాథ్ బుద్ధ భవన్ విశ్లేషకులు డాక్టర్ రాజ సిద్ధార్థ మరియు విశ్లేషకులు గొర్రె రవికుమార్, సాంస్కతిక సారధి రాజలింగం, అంకేసరపు సారయ్య ,ఎస్ గణేష్ బూజుగుండ్ల కిషన్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు యాళ్ల సంజయ్, కార్యదర్శి సాదు వేణు, కోశాధికారి డాక్టర్ పీసరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మొండి కుంటను సందర్శించిన అధికారులు

చెరువులో మట్టి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు

'నవతెలంగాణ' కథనంపై కదిలిన అధికారులు



నవతెలంగాణ-నర్సంపేట

రాజుపేటఏజన్సీ గ్రామ పరిధిలోని మొండి కుంటను రెవెన్యూ, సాగునీటి ఇంజనీరు సందర్శించారు. మంగళవారం 'నవ తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'రాజుపేట ఏజన్సీలో మట్టి మాఫీయా' అనే కథనంపై అధికారులు స్పందించారు. ఈసందర్భంగా తహసిల్దార్ వాసం రాంమూర్తి మాట్లాడుతూ రాజుపేట 1/70 చట్టం అమలు ప్రాంతమని ఎక్కడ ఎలాంటి తవ్వకాలు చేపట్ట రాదన్నారు. సహజ నీటివనరులైన చెరువు కుంటల్లో తవ్వకాలు చేయడంపై విచారణ చేపట్టి మట్టి వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు చేపడుతామన్నారు. మట్టి తవ్వకాలను రాత్రి వేళల్లో చేస్తున్నారని నిరంతరం పర్యవేక్షించాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజాక్, వీఆర్ఏ ఉపేందర్‌ను ఆదేశించారు. నియంత్రణకు ఇబ్బందులు ఎదురైతే 100 డయల్‌కు ఫోన్ చేసి పోలీసుల రక్షణ తీసుకోవాలన్నారు.

లాటరీ పద్ధతిలో మైనార్టీ రుణ లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-మహబూబాబాద్

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం మానుకోటలో శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మీప్రసన్న లాటరీ చిట్టీలు తీశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, మెప్మా డిఎం సి.విజయ, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, మార్నేని రఘు, డౌలగర్ శంకర్, భూక్య రవి, జన్ను మహేందర్, హెల్త్ అసిస్టెంట్ లత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం పై అవగాహన



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని బొంతగట్టునాగారంలో లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మనోస్ యునిదాస్ వారి డైరెక్టర్ విజయపాల్ రెడ్డి ఆదేశానుసారం సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గల 16 తండాలను నాలుగుక్లస్టర్స్‌గా విభజించడం జరిగింది అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు ఎక్కువ శాతం వినియోగించి పంటలు పండించడం వల్ల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నరని, సేంద్రీయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు.ఈ కార్యక్రమంలో కోసం సత్యనారాయణ, రవీందర్, బిచ్చా, తిరుమల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహిళా సంఘాల ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న వీవోఏల సమస్యలు పరిష్కరించాలని వీవోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల అధ్య క్షుడు సనికినేని శ్రీనివాస్ అన్నారు. వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యకు సంఘ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విఓఏల సంఘం నాయకుడు సనికినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారిని అభివృద్ధి పరచడంలో వీవోఏల పాత్ర కీలకమని తెలిపారు. వీఓఏలకు ప్రభుత్వం నుంచి 3,900 రూపాయల గౌరవ వేతనం అందుతుందన్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, ఖర్చులకు అనుగుణంగా నెలకు 26 వేల రూపాయల గౌరవ వేతనంగా అందించాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులుగా తమను గుర్తించాలని, సాధారణ ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు అందించాలన్నారు. వీవోఏల డిమాండ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈదునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మంజుల, కోశాధికారి సభీనా, ప్రతినిధులు కల్లెడ రజిత, కోమాల్ల మమత, ధీకొండ దర్గయ్య, మురళి, రాధిక, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం రెండోసారి ప్రకటించిన జీవో నెంబర్ 58, 59 ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలందరూ ఇళ్ల స్థలాల పట్టాలు పొందాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సూచించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణ పరిధిలోని 17వ వార్డులో ఎమ్మెల బానోత్ శంకర్ నాయక్ పర్యటించారు. కాలనీలో గతంలో దరఖాస్తు చేసుకున్న పేదలకు 58, 59 జీవో ద్వారా మంజూరైన పట్టాలు పంపిణీ చేశారు. వార్డుకు కేటాయించిన 50లక్షలతో పలు అభివృద్ధి పనుల ఎంపిక కొరకు స్థానిక కౌన్సిలర్ యల్లపుష్పలత రెడ్డితో టిఆర్ఎస్ నాయకులు యాల మురళీధర్ రెడ్డితో కలిసి వార్డు ప్రజలతో మాట్లాడారు. వీధి వీధి తిరుగుతూ సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకొని వార్డులో చేయాల్సిన అభివృద్ధి పనులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, గుగులోత్ బాలు, డౌలాగర్ శంకర్, దాసరి రావిష్, జన్ను మహేందర్, కొండ్ర ఎల్లయ్య, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ స్కానింగ్ సెంటర్లను ప్రాథమిక వైద్యాధికారిని మీరజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పట్టణంలోని అమ్మ హాస్పిటల్, వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్, తొర్రూర్ ఇమేజ్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అన్నారు. ఆయా నర్సింగ్ హోంలలో సాధారణ ప్రసవాలు, సెక్షన్స్ (ఆపరేషన్) డెలివరీల నమోదును ప్రతి నెల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటర్ అధికారి రాజు, ఆయా ఆసుపత్రుల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ సీడ్‌తోనే రైతుల ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-కొత్తగూడ

హైటెక్ సీడ్ 5016 రకం మొక్కజొన్న పంటతోనే రైతులు ఆర్థిక అభివద్ధి చెందుతారని హైటెక్ సీడ్స్ ఏఎస్ఎం రాజిరెడ్డి అన్నారు.బుధవారం గంగారం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో హైటెక్ సీడ్స్ ఎండిఓ నరెడ్ల విజయ్ ఆధ్వర్యంలో ధనసరి సారయ్య వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5106 రకం మొక్కజొన్నలు ఎకరానికి 38 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. వాతావరణం మార్పులను తట్టుకునే శక్తి ఈ రకానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి, తాళ్ల గుంపు, చింతగూడెం, నర్సిగూడెం గ్రామాల రైతులు, డిస్ట్రిబ్యూటర్ ఇస్లావత్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సారయ్య పాల్గొన్నారు.

ఈద్గాను పరిశుభ్రంగా ఉంచాలి : చైర్మన్



నవతెలంగాణ-మహబూబాబాద్

ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పాత బజారులో గల ఈ ద్గాను పరిశుభ్రంగా ఉంచాలని అవసరమైన మరమ్మతు పనులు చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం చైర్మన్ కమిషనర్ ఈద్గాను సందర్శించి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజు వందలాదిగా ముస్లింలు ప్రార్థనలు చేసుకునే పరిస్థితి ఉన్నందున వెంటనే అవసరమైన మరమ్మతు పనులు చేసి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ఆదేశించారు. ముస్లిం పెద్దలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి.ఫరీద్, డౌలాగర్ శంకర్, జన్ను మహేందర్, అసద్ పాల్గొన్నారు.

కవి,రచయిత అరుణ్ గౌడ్‌కు నంది అవార్డు ప్రధానం



నవతెలంగాణ-గార్ల

కవి,రచయిత,సామాజిక సేవకుడు,విశ్రాంత ఉద్యోగి మండల వాసి బూడిద అరుణ్ గౌడ్ హైదరాబాద్ కళానిలయం వారి చేతుల మీదుగా మంగళవారం నంది అవార్డును అందుకున్నారు. అరుణ్ గౌడ్ రచించిన కవితలు, రచనలు, పాటలు, సామాజీక సేవలను గుర్తించిన హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభకళా నిలయంలో అరుణ్ గౌడ్-రాణి దంపతులకు రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ వకులాభరణం కష్ణమోహన్, బలగం సినిమాలో నటించిన నటీ నటులతో కలిసి శాలువతో సత్కరించి నంది అవార్డును అందించారు. అరుణ్ గౌడ్ గతంలో వృద్ధాప్యంలో ఉన్న కన్న కొడుకుల గురించి వ్రాసిన కవిత (జాతీయ అవార్డు పొందిన)కవితను అరుణ్‌గౌడ్ వినిపించగా వేదికపై ఉన్న వారు ఇటివల విడుదలై ప్రజాదరణ పొందుతున్న బలగం సినిమాకు సమానమైన కవిత అని ప్రశంసించారు. వేదికపై ఉన్న సినీ నిర్మాత శ్రీ బధరినాథ్ ప్రస్తుత సమాజానికి ఉపయోగపడే ఈ కవితను పాటగా మార్చి ఇస్తే తదుపరి సినిమాలో పెడతామని అడిగినట్లు తెలిపారు.కరోనా వారియర్‌గా సేవలు అంధించిన అరుణ్ గౌడ్ కుమారుడు డాక్టర్ బూడిద నిరంజన్ కుమార్‌ను శాలువతో సత్కరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద వంగర మండలంలో ముందుగా ధాన్యం రానున్నందున కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లు చేపట్టాలని, అకాలవర్షాలకు ధాన్యం తడిసిపోకుండా రైతులు భద్రపరుచుకునే విధంగా అవగాహన పరచాలని, కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వర్షాలకుతడిసిపోకుండా భద్రపరు చుకునేందుకు టార్పాలిన్‌లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు.అలాగే అవసరాలకు తగ్గట్టుగా గన్ని బ్యాగ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. కేసముద్రం, కురవి మండలాలలో గత ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్య ఆర్డీవోలు కొమరయ్య రమేష్ సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సహకార శాఖ అధికారి ఖుర్షీద్ మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలను సంఘటిత పరిచిన కిసాన్ సభ

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న





నవతెలంగాణ-మహబూబాబాద్

భూస్వామ్య వ్యవస్థను రద్దు దున్నే వానికి భూమి దక్కాలని నినాదంతో గ్రామీణపేదలను అఖిల భారత కిసాన్ సభ ఐక్యం చేసిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం మహబూబాద్ జిల్లా కార్యాలయం ముందు జిల్లా ఆధ్యక్షులు గునిగంటి రాజన్న కిసాన్ సభ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టివెంకన్న మాట్లాడారు. దున్నేవాడికే భూమి, ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలనే నినాదంతో 1936 ఏప్రిల్ 11న స్వాతంత్రోద్యమంలో భాగంగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఏర్పడిందని అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు,ఇతరగ్రామీణ పేదల్ని సంఘటిత పరిచిందన్నారు. భూస్వామ్య విధానాన్ని సమూలంగా రద్దు చేయడం, దున్నేవానికి భూమి ఇవ్వడం, పేద రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యత పునాదిగా రైతాంగాన్ని ఐక్యపర్చిందని వెంకన్న అన్నారు. రైతు సమస్యలపై ఆందోళనలు నిర్వహించడం, ఇతర వర్గాల పోరాటాలకు సంఘీభావం తెలియజేసిందన్నారు. మార్కెట్ గుత్తాధిపత్యంతో సాగే దోపిడీని ఎదిరించిందన్నారు. వ్యవసాయంలో విదేశీ కంపెనీల చొరబాటును తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. భూసంస్కరణలను అమలు జరపాలని జరిగిన పోరాటంలో 1968లో మొదటిసారి, 1973లో రెండవసారి భూ సంస్కరణలు జరిగాయన్నారు. ఫలితంగా 64.96 లక్షల ఎకరాలు స్వాధీనం చేసుకొని 54.02 లక్షల ఎకరాలు పంపిణీ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను ఢిల్లీలో రైతాంగ పోరాటం ఫలితంగా ఉపసంహరించబడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, కనీస మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాసంఘాలనాయకులు బానోత్ కిరణ్, తోట శ్రీను, కుమ్మరికుంట్ల నాగన్న, గవిని వెంకన్న, చిపిరియాకయ్య, యమగాని వెంకన్న, రాములు, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : భారత దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై ఆల్ ఇండియా కిసాన్ సభ నిర్వహించిన పోరాట పాత్ర అద్వితీయమని మార్తినేని పాపారావు అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మార్తినేని పాపారావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పాపారావు మాట్లాడుతూ మనువాద భావాజాలంతో దేశాన్ని పాలిస్తున్న కేంద్ర పాలకులు, రైతుల పట్ల రైతాంగ అభివృద్ధి పట్ల అవలంభిస్తున్న విధానాలపై సమర్శిల పోరాటాలు మార్గదర్శి ఏఐకేఎస్ అని ఆంగ్లేయుల పాలనలో రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు సహజానంద, సరస్వతి, ఈఎంఎస్ నంబూద్రిపాద్, ఎస్.పుచ్చలపల్లి సుందరయ్య లాంటి ఉద్దండుల నేతృత్వంలో పురుడు పోసుకొని గోవా రైతాంగ ఉద్యమానికి తలమానికం అవలంభించిన ఆస్ఫూర్తితో భవిష్యత్తులో రైతాంగ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, కోడిశాల వెంకన్న, జల్లె జయరాజ్, నీరుటి జలంధర్, నేరేడు పద్మ, ఎండి పాషా పాల్గొన్నారు.

గార్ల : అఖిల భారత కిషన్ సభ (ఎఐకేఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం పిలుపు మేరకు సంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరావు జెండాను ఎగురవేసి మాట్లాడారు. దున్నే వాడికి భూమి, ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా 1936లో ఏర్పడిన రైతు సంఘం రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర గ్రామీణ పేదలను సంఘటిత పరచి అనేక పోరాటాలకు నాయకత్వం వహించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరావు, నాయకులు సింగం వెంకటేశ్వర్లు, సిహెచ్.ఎల్లయ్య, సురేష్, రైతులు పాల్గొన్నారు.

బయ్యారం : అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం మండల కార్యదర్శి మంకెన తిరుపతిరావు జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి మధు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు పరిచినట్లే పరిచి దొంగ చాటుగా వాటిని అమలు చేయాలని చూస్తున్నారని, రైతుల మోటార్లకు మీటర్ల బిగించి రైతుల మీద అధిక భారం పడేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనిని తక్షణమే విరమించుకోవాలన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని,అన్నిపంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని డిమాండ్ చేశారు. బయ్యారం పెద్ద చెరువు కాలువలు ఉపాధి హామీ పనులు పెట్టి రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రనాయకులు మందా రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తుడుసు యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు అప్పయ్య, నాయకులు శ్రీను, లక్ష్మీపతి పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పాలకుర్తి

రజకుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గలఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి దయాకర్ రావు రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల కరపత్రాన్ని రజకసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్‌తో పాటు రజక వృత్తిదారుల సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తితో రజకులు ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ముత్తారం మాజీ సర్పంచ్ భూమ రంగయ్య, లొంక ఐలయ్య, మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, చిట్యాల యాకయ్య, దేవరుపులమండల అధ్యక్షులు రెడ్డిరాజుల రమేష్, రెడ్డిరాజుల కొండయ్య, కొడకండ్ల నాయకులు దూదిగాని లింగయ్య, రెడ్డి రాజుల గురువయ్య, లొంక మల్లేష్, దూదిగాని నాగరాజు, కొండ్రతి ఉపేందర్, తాడూరి రాములు, లొంక రజాక్, జ్యోతి అంజయ్య, జ్యోతి యాదగిరి, చిట్యాల ఎల్లయ్య, చిట్యాల మధు, చిట్యాల వెంకన్న, చిట్యాల సంపత్, గుడికందుల రవి, యాకయ్య, లొంక ఐలోని తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు 12 రకాల సరుకులు ఉచితంగా అందించాలి

పీవైఎల్, పీఓడబ్ల్యూ డిమాండ్



నవతెలంగాణ-బయ్యారం

ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మంగళవారం మండలంలోని ఇసులాపురం, కొత్తపేట, గంధంపల్లి రేషన్ షాపుల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి పివైఎల్ జిల్లా నాయకులు కొలిపాక రవి మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన పేదలందరికీ 12 రకాల సరుకులను ప్రభుత్వం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించిందని, దీని వలన పేదలకు భూములు ఇళ్ల స్థలాలు కొలువులు ఇండ్లు రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకుంటే ఆ సర్వేలను తుంగలోతొక్కి ప్రజల ఆశలను నీరుగార్చారన్నారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఇది మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని అన్నారు. పాలకులు ధరల మీద ధరలు పెంచుతూ ప్రజల పై అధిక భారాలు మోపుతున్నారని అన్నారు. అదే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలకు పెంచి సబ్సిడీ ఎత్తివేసి అదానీ అంబానీలకు లక్షల కోట్లు దోచిపెడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అచ్చా దిన్ అని ఒకరంటే బంగారు తెలంగాణ అని మరొకటి అంటున్నారు కానీ ప్రజలకు ఆహార భద్రత కల్పించే ప్రణాళికలు మాత్రం లేవన్నారు. పైగా ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుగార్చే వైపుగా పాలకుల విధానాలు ఉన్నాయన్నారు. కేసీఆర్ పాలనలో ఇప్పటికే అర్హులైన లక్షలాదిమంది లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్న అవి నేటికీ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం అవి కూడా ఎఫ్సిఐ గోదాంలో ముఖి పురుగులు పడ్డ బియ్యం ఇస్తున్నారని అవి తిన్న ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన పేదలందరికీ 10 కేజీల సన్న బియ్యం సరఫరా చేయాలని 12 రకాల సరుకులను ప్రజలకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు కష్టాల శ్రీను,రేషన్ కార్డు లబ్ధిదారులు గట్టు దొరబాబు, పాలకుర్తి లక్ష్మయ్య, మునక బాలరాజు, కష్టాల యశోద, చెరుకునూరి అక్కమ్మ, కవిత, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్టూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఏప్రిల్16,17,18న తిరుపతిలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.లింగన్న కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు. దేశంలో135 కోట్ల జనాభాలో 45 కోట్ల మంది కార్మిక వర్గం వివిధ సెక్షన్ల క్రింద చీలిపోయి ఉన్నారనీ ఆయన తెలిపారు. ఐఎఫ్‌టియు అఖిల భారత మహాసభలు తిరుపతిలో జరుగనున్న నేపథ్యంలో ఇఫ్టూ జాతీయ కమిటీ ముద్రించిన పోస్టర్లను, కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ కేవలం ఐదు కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కలిగి 40 కోట్ల మంది కార్మికులు అభద్రతతో జీవితాలను వెల్లదిస్తున్నారని వారు తెలిపారు. అసంఘటిత రంగంలో ఉన్న 92 శాతం మంది కార్మికులకు, కార్మిక చట్టాలు అమలుకు నోచుకోలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్‌కు సరైన వేతనాలు లేక బ్రతుకు దినదిన గండంగా మారిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్పొరేట్ కంపెనీలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తోందని తెలిపారు. మోడీ ఇచ్చిన ఎన్నికల హామీలు ఉద్యోగ భద్రత, రెండు కోట్ల కొలువుల మాట నీళ్ల మూటగా మారిందన్నారు. చికాగో కార్మికుల రక్తతర్పణతో ఎనిమిది గంటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా అమలు చేయబడుతుంటే, నేడు మోడీ సర్కార్ 12 గంటలకు పని విధానం తేవాలని ప్రయత్నిస్తోందన్నారు. ఐఎఫ్టియు జాతీయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ అపర్ణ, బి.ప్రదీప్, పి.ప్రసాద్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పిన్నోజు చంద్రమౌళి, సజ్జనపు సరస్వతి, చిట్టిమల్ల అశోక్, శ్రీనివాస్, రమేష్, మంగమ్మ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కస్తూరీ నగరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు భూక్యా రవి నాయక్ తండ్రి భూక్యా బిచ్యా నాయక్ అనారోగ్య కారణంగా మరణించడంతో మంగళవారం మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ భూక్యా బిచ్యు పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ బానోత్ కృష్ణ కుమారి, నాయకులు బానోత్ మురళి కృష్ణ, హరిదాస్, శంకర్, మాలోత్ సురేష్, హచ్చు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రం కుటుంబ పరామర్శ...

మండలంలోని లక్ష్మీ నరసింహపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఈర్ల వీరభద్రం అత్తయ్య చెవుల బుచ్చమ్మ ఇటీవల చనిపోవడంతో మంగళవారం మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ చెవుల బుచ్చమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నాయకులు ఈర్ల వీరభద్రం, వెంకటేష్, రాయల ఐలయ్య, కాడబోయిన వెంకన్న, వార్డు సభ్యులు రమణయ్య, ఎరబోయిన జగన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కామ్రేడ్ బీమనాథం వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, పార్టీ శ్రేణులతో కలిసి వెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన కుమారులు శ్రీనివాస్, మోహన్, రాజులతో కలిసి మాట్లాడారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశం ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు మారబోయిన ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నర్మెట్ట

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నర్మెట్ట మండలంలోని వెల్దండ రిజర్వాయర్ చోటు చేసుకుంది. ఎస్ఐ జానీ పాషా తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం వెల్దండ గ్రామ శివారులోని రిజర్వాయర్ వెనుక సుమారు 60 సంవత్సరాలు కలిగి గుర్తు తెలియని మగవ్యక్తి మృతదేహం లభించిందని, తెలుపు రంగు దోతి, షర్ట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. ఇతడి గురించి ఎవరికైనా సమాచారం లభించినచో సీఐ నర్మెట్ట 8712685203, ఎస్సై నర్మెట్ట 8712685204, పిఎస్ నర్మెట్ట 8712685033 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

గుర్తుతెలియని మృత దేహం లభ్యం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ వెనకాల గల పామాయిల్ తోటలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపి వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ వెనకాల గల చిట్టి నర్సిరెడ్డి పామాయిల్ తోట ఆవరణలో సుమారు 30 సంవత్సరాల వయసు గల మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందడంతో వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి రావడంతో గుర్తించిన వ్యవసాయదారుడు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఎస్సై నవీన్ కుమార్ చేరుకొని విచారణ చేయగా రెండు మూడు రోజుల నుండి ఇక్కడే తిరుగుతున్నాడని స్థానికులు తెలపడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.వీరి వెంట సిబ్బంది జమాల్, అనిల్ కుమార్‌ఉన్నారు.

మట్టేవాడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెండ్ సస్పెన్షన్

నవతెలంగాణ-గూడూరు

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో మట్టేవాడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సురేందర్‌ను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీవో అంకిత్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆశ్రమ పాఠశాల విద్యార్థి హర్షిత్ ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ఈ నేపథ్యంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా బాధ్యున్ని వార్డెన్‌ను చేస్తూ వార్డెన్ సస్పెండ్ చేశారు.

పైలా ఆశయ సాధనకు పోరాడాలి : ఏఐకేఎంఎస్



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు నిర్వహించిన పైలా వాసుదేవ రావు పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని ఆయన ఆశయాల సాధనకు పోరాడాలని ఏఐకెఎంఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగంధర్‌లు పిలుపు నిచ్చారు. గోదావరిలోయ శ్రీకాకుళ రైతాంగ పోరాట యోధుడు విరామ మెరుగని అజ్ఞాత సూర్యుడు పైలా వాసుదేవరావు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పైలా వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాకుండా సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎన్నో సంఘ సంస్కరణలకు నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టి సురేందర్, గజ్జి సోమన్న, పసునూరి రాజమల్లు, సిద్ధబోయిన జీవన్, నరేష్, జామ్లా, వెంకన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం



నవతెలంగాణ-దేవరుప్పుల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపదలో అండగా నిలిచే శ్రీకాంత్‌గౌడ్‌ను మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం మండలంలోని పెద్దమడూరు గ్రామంలో కలిసి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారం అందించాలని కోంగా వెంటనే స్పందించిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం నగదు అందించారు.అడిగిన వెంటనే సహాయ సహకారం అందించిన శ్రీకాంత్ గౌడ్‌కు ధర్మపురం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, మాజీ ఎంపిటిసి జోకు బిక్షపతి, గ్రామ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, నాయకపు శేఖర్, ఎల్లయ్య, వంగాల చిరంజీవి, యాకన్న, చంద్రగిరి సంపత్, నాయకపు శ్రీనివాస్, బబ్బూరి రవి, గోరిపెల్లి సంపత్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు చవటలు, దద్దమ్మలు, సన్యాసులు

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ నుండి బీజేపీ ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఉట్టి చవటలు, దద్దమ్మలు, సన్యాసులు, ఒక్క విభజన చట్టాన్ని కూడా అమలు చేయలేకపోయారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మండి పడ్డారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల గ్రామం నీటి సమృద్ధి విభాగంలో జాతీయ స్థాయి ప్రథమ స్థానంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలను ఆయన అభినంధించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందే తప్ప తెలంగాణకు ఒరగబెట్టింది ఏమిలేదని, మహాత్మ గాంధీ చెప్పినట్టు పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు అనే నినాదంతో సీఎం కెసిఆర్ పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని తీసుకొని పల్లెల రూపురేఖలు మారుస్తున్నాడన్నారు.ఆంధ్రప్రదేశ్ గిరిజన విశ్వవిద్యాలయం ఉందని, కనీసం తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా అంశంపై తెలంగాణ బిజెపి నేతలు మోడీతో మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు నర్సింహులు, భాస్కర్, సావిత్రి, నాయకులు రాంబాబు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

నాలుగు సంవత్సరాలుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరింది. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు గర్వందుల సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేశామని తెలిపారు. స్పందించిన మంత్రి ఎర్రబెల్లి పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రమ్య, యుగేందర్, వంశీ,లింగం, రాజేందర్, శంకర్, మహేష్, సతీష్, రాజు, అనూష, సంతోష్, చంద్రశేఖర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.







ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓగులాపూర్ లో రాస మల్ల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మతి చెందడంతో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇనగల వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపి ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మన్నెం ప్రకాష్ రెడ్డి ,మండల కన్వీనర్ పోలెపాక శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాసమల్ల కిరణ్, దుబాసిరాజేందర్ ,పోశయ్య, బిక్షపతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దామెర గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్నిఎంపిపి మేకల స్వప్న ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ, అంద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం,దామెర గ్రామంలో రెండవ విడత నెల రోజుల ఉంటుందని, ఈ కంటి వైద్య శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు.స్థానిక సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి, మొదట కంటి పరీక్ష చేయించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల రజిని, గొర్రె ఆదాం, ఉప సర్పంచ్ కదారి భిక్షపతి, రాజామౌళి, చెంద్రమౌళి, వెంకన్న, ఎల్కతుర్తి పిహెచ్ సి వైద్యాధికారి ఇక్తేదార్ అహ్మద్, కంటి పరీక్ష కేంద్ర వైద్యురాలు వర్ష ఆప్టోమిస్ట్ శ్వేత, కేకే జునేది, సుజాత, వసంత్, రమేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థి ఓరగంటి ఎల్లయ్యకు డాక్టరేట్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన శాస్త్రం పరిశోధక విద్యార్థి ఓరగంటి ఎల్లయ్య కు డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు కే.యూ. పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ప్రకటించారు. ఎల్లయ్య 'సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ తెలంగాణ స్టేట్-ఎస్టడీ ఆన్ సానిటరీ వర్కర్స్ ఆఫ్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్' అనే అంశంపై విభాగ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ టివి సుజాతకుమారి పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశాడు. నర్సింగాపూర్ గ్రామం, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన ఎల్లయ్య కు డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా సహ పరిశోధకులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

మున్నాకు అంబేద్కర్ రత్న అవార్డు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్నా కు సహారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రత్న అవార్డును అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో సేవలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి ఈ అవార్డును అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు, వద్దులు, అనాథ పేద పిల్లల సేవా తాత్పర్లు, సామాజిక సేవా కార్యకర్త మహమ్మద్ మున్నా ను ఎంపిక చేసి మెయిల్ ద్వారా అంబేద్కర్ రత్న ప్రశంసా పత్రాన్ని నిర్వాహకులు డాక్టర్ అక్లాక్ అహ్మద్ మెయిల్ ద్వారా మున్నాకు పంపించారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల వైద్య ఖర్చులకు అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు నిరుపేదలకు వరమని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారంకు చెందిన అనిగాల శ్రీకాంత్, కొత్తగట్టు సాంబయ్యలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన నాయకులు కొత్తగట్టు సాయికృష్ణ, బెరుగు రాకేష్, రాజు పాల్గొన్నారు.

కంటివెలుగు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని వడ్లకొండ గ్రామంలో విజయవంతంగా మంగళవారంతో ముగిసిందని స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడ గాని రాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా చివరి రోజు కావడంతో సతీసమేతంగా కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో మార్చి 27న ప్రారంభమైన కంటివెలుగు శిబిరం ఏప్రిల్ 11 వరకు విజయవంతంగా ముగిసిందని స్థానికులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. అనంతరం వైద్య బందం మాట్లాడుతూ దాదాపు 1340 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకోగా, అందులో 200 మందికి దూరపు చూపు అద్దాలు, 208 మందికి దగ్గర చూపు అద్దాలు అందజేసినట్లు, 241మందికి కంటి శాస్త్ర చికిత్సకు అవసరం ఉండడంతో వరంగల్ లోని రీజనల్ ఐ హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలో విజయవంతంగా 15 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు గాను వైద్యాధికారులకు, ప్రోగ్రాం ఆఫీసర్లకు, నర్సులకు, ఆశా వర్కర్లకు, ఏఎన్ఎం లకు సర్పంచ్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

చేతి పంపులకు మరమ్మతులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో వేసవికాలంలో స్థానిక ప్రజలకు మంచినీటి సమస్యలు పరిష్కరించాలనే సంకల్పంతో ముందస్తుగా గ్రామం లో మంగళవారం చెడిపోయిన బోరింగ్ లకు సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అ మడగాని రాజు యాదవ్ మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మెకానిక్ చంద్రయ్య గ్రామస్తులు బుచ్చయ్య, ఎల్లయ్య, సాయిలు, రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదిరెడ్డికి ట్రస్మా టి షాట్ ఒలంపియాడ్ అవార్డు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రస్మా ఈ అబ్యాస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ట్రస్మా టీ షాట్ ఒలంపియాడ్ 2022 అవార్డును ముల్కనూర్ ఎస్ఆర్కే పాఠశాల కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అందుకున్నారు కరీంనగర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సమావేశంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేషగిరిరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు ట్రస్మా మండల స్థాయి అధ్యక్షునిగా సేవలందించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతుండగా అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆది రెడ్డి పేర్కొన్నారు న్యూ మోడల్ స్కూల్ డైరెక్టర్ చెప్పియ్యాల గోపాల్ రెడ్డి సీలో యం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ అచ్చ అశోక్ లు కూడా ఉత్తమ సేవల అవార్డు అందుకున్నారు.

టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దుచేయాలి

యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తోట పవన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ ఉద్యోగాల కోసం లైబ్రరీలో, స్టడీ సర్కిల్ లలో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఉచితభోజన సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పిన మంత్రి కేటీఆర్ మాట నిలబెట్టుకోవాలని యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ఉపాధక్షులు తోటపవన్ డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ఉపాధక్షులు తోటపవన్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా గ్రంధాలయంలో నిరుద్యోగులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ఉపాధక్షులు తోట పవన్ మాట్లాడారు. టీఎస్ పిఎస్సి పేపర్ లికేజి కావడంతో నిరుద్యోగులకు తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని అన్నారు. టీఎస్ పీఎస్ పరీక్షలు రాసే ప్రతి అభ్యర్థికి నెలకు పది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీఎస్ పీఎస్ బోర్డు రద్దు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యుపీఎస్సి తరహాలో పక్కడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ అధ్యక్షులు సైండ్ల శ్రీకాంత్, పర్నేమ్ అరుణ్‌రెడ్డి, మల్యాల మనీష్, బొల్లం పవన్, సింగపాక రాహుల్, దుబ్బాక సాయి కష్ణ, వెంకట్ రమణ, శివ ప్రసాద్, వినయ్ బన్నీ, సాత్విక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



వారంలోపు గొర్రెల పంపిణీ : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

వారంలోపు గొర్రెలపంపిణీ లబ్దిదారులకు అవగాహన సదస్సులు, లబ్దిదారుల వివరాలను నమోదు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలు గురించి మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గొర్రెల కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలోని జిల్లా అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడంజరిగింది. జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రీనివాస్, గొర్రెల పంపిణీ కార్యక్రమం రెండో విడత గురించి గొర్రెలకొనుగోలు చేయడానికి ఏర్పాటు చేసి న జిల్లా ఆఫీసర్లకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారులకు సంబంధిం చిన వివరాలను సేకరించి ఈ- లాబ్ లో నమోదు చేయాలని, మండలంలో లబ్దిదారుల వివరాలను పరిశీలించడానికి మండల పశువైద్యఅధికారి, ఎంపిడిఓ, నాయబ్ తహసిల్దార్‌లతో మండల కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. లబ్ది దారులలో ఎవరైనా మంణిస్తే వారి వివరాలు సేకరిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో రాము, వసుచంద్ర, పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మల్లయ్య, జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ రామ్ రెడ్డి, అడిషనల్ పిడి రవి, ఏడి అగ్రికల్చర్ దామోదర్ రెడ్డి, జిఎండిఐసి హరిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

సదరన్ ట్రావెల్స్ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సదరన్ ట్రావెల్స్ 1970లో న్యూఢిల్లీలో ప్రధాన కార్యాలయంలో స్థాపించబడింది. భారతదేశం అంతటా శాఖలను విస్తరించే దిశగా ఇప్పుడు వరంగల్ లో ఈకొత్త శాఖను ప్రారంభించి అన్ని ప్రయాణ పర్యాటక అవసరాలను తీరుస్తుంది. వేలాది మంది ప్రయాణీలకు సదరన్ ట్రావెల్స్ విశ్వాసనీయ ప్రయాణ భాగస్వామిగా ఉంది. ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సదరన్ ట్రావెల్స్ మన వరంగల్‌కు రావడం చాలా ఆనందంగా ఉంది మన వరంగల్‌లోని ప్రయాణ యాత్రికులకు సేవలందించేందుకు వారిప్రయాణ అనుభూతులను చిరస్మరణీయంగా ఎలాంటి అవతారాలు లేకుండా చేయడానికి సంస్థ ప్రయాణిస్తుంది. శ్రీ సదరన్ ట్రావెల్స్ భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందింది. అలాగే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పర్యాటకశాఖ నుండి మరెన్నో అవార్డులను అందుకున్న సంస్థ సదరన్ ట్రావెల్స్ రంగ ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సదరన్ ట్రావెల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆలపాటి ప్రవీణ్ కుమార్ వరంగల్ నగరంలో నూతన కార్యాలయంలో దేశీ అంతర్జాతీయ విహార యాత్రాలను, తీర్థయాత్రలను, విమాన టికెట్లు ప్రపంచవ్యాప్తంగా హెూటల్ రిజర్వేషన్లు వీసా సేవలు అందిస్తుంది. మా సదరన్ ట్రావెల్స్ కస్టమర్లు సంతప్తి నిబద్ధత కొత్త బ్రాంచ్ లో ఆఫర్లతో ప్రతిబింబిస్తుంది. మా ఈ సదరన్ ట్రావెల్స్ గత ఐదు శతాబ్దాలుగా టూరిజం, సేవలందిస్తూ పాన్ ఇండియా శాఖలను కలిగి ఉన్న ప్రముఖ సంస్థ సదరన్ ట్రావెల్స్, కాశ్మీర్ వంటి ప్రదేశాలతో సదరన్ ట్రావెల్స్ దుబాయ్ థాయిలాండ్ సింగపూర్ అంతర్జాతీయ ప్రయాణ అవసరాలను తీరుస్తుంది అన్నారు.





నిబంధనలను ఉల్లంఘిస్తే.. కటకటాల పాలే

నవతెలంగాణ-రాయపర్తి

బైండోవర్ ఉల్లంఘనలను ఉల్లంఘిస్తే కటకటాల పాలు కావడం ఖాయమని వర్ధన్నపేట ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్ అన్నారు. బైండోవర్ ఉల్లంఘన కేసులో నలుగురికి జైలు శిక్ష విధించినట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట మండలం ఇల్లందకు చెందిన గుగులోత్ అరుణ, గుబ్బేటితండాకు చెందిన బానోత్ వినోద, వర్ధన్నపేటకు చెందిన బూర లలిత, నీలగిరిస్వామి తండాకు చెందిన నేతవత్ బుజ్జి, రాయపర్తికి చెందిన చేగొండఉపేంద్ర, కందికట్ల యాకమ్మ గతంలో గుడుంబా విక్రయ నేరానికి పాల్పడి వర్ధన్నపేట, రాయపర్తితహశీల్దారుల ముందు బైండోవర్ అయినప్పటికీ ప్రవర్తన మార్చుకోకుండా మరల ప్రభుత్వ నిషేధిత గుడుంబా విక్రయ బైండోవర్ నియమాలను ఉల్లంఘించినందున వర్ధన్నపేట తహశీల్దార్ రవిచంద్రారెడ్డి, రాయపర్తి తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ ఆదేశాల మేరకు నిందితులను వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్సై జి.సువర్ణ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రత్యేక మహిళా జైలుకు తరలించినట్లు వివరించారు. ప్రభుత్వ ఎక్సైజ్ నిబంధనలను ఎంతటి వారైనా తుంగలో తొక్కితే సహించేది లేదని స్పష్టం చేశారు.

గుడుంబా తయారీ ముడి సరుకులను విక్రయించిన, గుడుంబా తయారీ చేసిన, గుడుంబాను ప్రజలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



పార్టీకి బలం, బలగం కార్యకర్తలే : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలోనిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్య లో తరలివస్తున్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లోని బిఆర్ఎస్ నాయకులతో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి బలం,బలగం కార్యకర్తలేనని,అందరం సమన్వయంతో సమష్టిగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని, దేశంలోనే మన రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా నిలిపేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కషిని తెలియజేయాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను దోచి పెద్దలకు పెడుతున్న విషయంపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, బీజేపీకి ప్రజా బలం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీపై, ప్రజాప్రతినిధులపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ చేస్తున్న కషిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాలు కొత్త ఉత్సాహం నింపుతున్నాయని శ్రేణులు అభిప్రాయపడుతుండగా, ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లాలని ఇచ్చిన పిలుపుమేరకు సమన్వయంతో పనిచేసి, బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. సుదీర్ఘకాలం పోరాడి స్వరాష్ట్రాన్ని తెచ్చిన సీఎం కేసీఆర్ కేవలం ఎనిమిదిన్నరేళ్లలోనే తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌ని విజయవంతం చేయాలి : బీజేపీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటన పేరుతో గ్రూప్స్ పేపర్ లికేజీ కి కారణమవుతు విద్యార్థి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న చేతగాని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికై ఈనెల 15న హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్ పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండలసమావేశంలో గురుప్రసాద్ హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులా పురం శ్రవణ్‌కుమార్,ఉప్పుగళ్ళ శ్రీకాంత్‌రెడ్డి, గట్టువేణు, రవ్వ శివప్రసాద్, వెల్దె సదానం దం, ఊగ సాయి, ముద్దేరా గోపాల్, దుంపల పెల్లి జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : హనుమకొండలో ఈనెల 15న జరిగే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమంలో యువకులు,నిరుద్యోగులు విజయ వంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయ రాకుల మొగిలి పిలుపునిచ్చారు.ఈసమావేశంలో రమేష్, ఉప్పురాజు, నాగరాజు, శ్రీకాంత్, రామకృష్ణ, రాకేష్‌రెడ్డి, సుమన్, చంద్రమౌళి,రాజశేఖర్ పాల్గొన్నారు.

పరకాల : బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయుటకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ శాసనసభ్యులు, ఆలేరు అసెంబ్లీ పాలకు మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం అన్నారు. కానీ రెండు పర్యాయాలు అధికారం పూర్తి కావస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉద్యోగాలు కల్పించకుండావారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. మొన్న జరిగిన టి ఎస్ పి ఎస్ సి పరీక్షా పత్రాలు లీకు చేయుట వలన 30 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడ్డారని అన్నారు. ఉద్యోగాలు వస్తాయని కోచింగ్ సెంటర్లో అప్పులు చేసి ఫీజులు చెల్లించి రాత్రింబవళ్లు చదువుకొని నిరాశ పడ్డారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు నిరుద్యోగులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. 15 ఏప్రిల్ న చలో వరంగల్ నిరుద్యోగ మార్చ్ విజయం చేయుటకు యువకులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో భద్రాద్రి అసెంబ్లీ ప్రబారి దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతిలాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి ,ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం ,నాగేల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి ,మారేడుకొండ భాస్కర చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

విడిపోయిన కుటుంబాలను కలుపుతుంది బలగం సినిమా

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హన్మకొండ

ఎప్పుడో విడిపోయిన కుటుంబాలను తిరిగి కలుపుతోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ లో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాస్యం వినయ్ భాస్కర్ సినిమా చూసిన అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛమైన మట్టికథతో రూపొందించిన బలగం సినిమా తెలంగాణ సంస్కతిని ప్రతిబింబించే విధంగా ఉందని ఉమ్మడి కుటుంబాలకు దూరమైన ప్రస్తుత తరుణంలో ఇలాంటి సినిమాలు రావడం వల్ల విడిపోయిన అన్న తమ్ముళ్లు అక్క చెల్లెలు తిరిగి కలుసుకుంటున్నారని ఇలాంటి మంచి సినిమాలు కార్పొరేటర్ మామిండ్ల రాజు తన డివిజన్ ప్రజలకు చూపించడం అభినందనీయమని అన్నారు. కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ సినిమాను తన డివిజన్లోని అన్ని ప్రధాన కూడలిలో తన సొంత నిధులతో ప్రజలకు చూపిస్తానని అన్నారు. మొదటి ప్రదర్శనకు పిలవగానే వచ్చిన ప్రభుత్వ చీఫ్ వినయ్ భాస్కర్ కు డివిజన్ ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటిపరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచిత కళ్ళద్దాలు పొందాలని, శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఎంజీఎం కు రిఫర్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవీంద్ర, శ్రీనివాస ప్రసాద్, రవీందర్, సుగుణ, దిలీప్, హెల్త్ అసిస్టెంట్ రోజులిన్, సాంబలక్ష్మి, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పదవ తరగతి పరీక్షలను భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలో ఈ నెల 3 తేదీన ప్రారంభమై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూర్ సిఐ బండారి కుమార్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు మధ్య మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి.ఉమ్మడి వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ లీక్ అయిన కూడా ఆత్మకూరు మండలంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించడం వల్ల ప్రశాంతంగా జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రజావేక్షణలో ఆర్ఐ.రవీందర్,హెడ్ కానిస్టేబుల్ వేణుభూపాల్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సహాయమాత గుహ సందర్శించిన అంధ విద్యార్థులు



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలోని రిజర్వాయర్ పైన నెలకొన్న సహా య మాత పుణ్యక్షేత్రాన్ని అంధ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విచారణ ఫాదర్ కోరం జోసెఫ్ మాట్లాడుతూ అంధ విద్యార్థులు కళ్ళు కనబడకపోయినప్పటికిని వారు మెట్లు ఎక్కుతూ మరియు తల్లి దీవెనలు పొందాలని, ఆ తల్లి వారితో నడుస్తున్న అనుభూతిని పొందారు. మెట్లు ఎక్కుతూ ఉండగా మరియ తల్లి గౌరవార్థం ప్రార్ధనలు చేస్తూ, పాటలు పాడుతూ ఎంతో భక్తి విశ్వాసాలతో వారు మొక్కలు చెల్లించుకున్నారని తెలిపారు.ఈ సహాయమత కొండపై ప్రతిష్ట చేసినటువంటి మరియు తల్లిని నేరుగా చూడలేకపోయినప్పటికిని వాళ్ళ మనసులతో వారి హృదయాలతో ఆ తల్లిని దర్శించుకుని వారికి కావలసినటువంటి కోరికలు కోరడం జరిగిందన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం ద్వారా ఎంతోఆత్మ అనుభూతిని పొందాము అని ప్రతి విద్యార్థి ఎంతో ఆనందపడ్డారు. సహాయమాతను సందర్శించిన వారిలో దాదాపు 50 మంది అంద విద్యార్థులు, ఫాదర్ దుర్గా తిరుపతి,ఫాదర్ మాచర్ల నవీన్ కుమార్, కార్మెల్ కాన్వెంట్ సిస్టర్స్ సందర్శించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నర్సంపేట

మండల పరిధిలోని జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో వాల్ పోస్టర్ ను జయముఖి కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాహిని దేవి మంగళవారం విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుండి ప్రారంభమయ్యే సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించే టెక్నో జిట్స్ 2023 ను విడుదల చేశామన్నారు.విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్ని కళాశాల డైరెక్టర్ శ్రీ వాహిని దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి,ప్రొఫెసర్ ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్యం శ్రీ.జీ.శంకర్ రెడ్డి ,డీన్ అకడమిక్ హమీద్ పాషా, ఈఈఈ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ రజనీ కుమార్, సివిల్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ సందాని, మెకానికల్ హెడ్ జవహర్, ప్రొఫెసర్ రామకష్ణ, వరుణ్, పున్నం చందర్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గోవుల సంరక్షణతోనే రైతుల మనుగడ



నవతెలంగాణ-వేలేరు

గోవులను సంరక్షిస్తేనే భవిష్యత్‌లో రైతుల మనుగడ సాధ్యమవుతుందని, తద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. మంగళవారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలో శ్రీలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా కొడెదూడెలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యకర సమాజం తయారవుతుందన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూసారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని అన్నారు. అనంతరం 10 మంది రైతులకు 20 కొడెదూడలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ప్రదర్శన రాష్ట్ర అధ్యక్షులు గాడిపల్లి రాజేశ్వరరావు , సూపరింటెండెంట్ దుర్గం రోజా, జాడి పవన్ కుమార్ . ఎంపీటీసీ జల్తారి సంపత్, గోశాల ప్రతినిధులు రామంచ సుధాకర్ , లక్ష్మి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోసం చేయడమే లక్ష్యంగా దళిత ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

అధికారం లోకి వచ్చినప్పటి నుండి గత 9 సంవత్సరాలుగా అంబేడ్కర్ విగ్రహం పెట్టని దళిత ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్ళీ నేడు స్పందించడం లో ఆంతర్యం ఏమిటోఅని మరోసారి దళితులను మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గం లోని, పర్వతగిరి మండల కేంద్రంలో ఇంతకు ముందే అంబేద్కర్ విగ్రహం వుండేదని, అయితే ఓ అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం తాకడం వలన అంబేద్కర్ విగ్రహం కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో 9 సంవత్సరాలుగా విగ్రహం నిర్మించడంలో విఫలం అయిన దళిత ఎమ్మెల్యే ఇప్పుడు అనుకోకుండా అంబేద్కర్ పై చూపిస్తున్న ప్రేమలో అంతర్యం ఏమిటో నేడు నియోజక వర్గ ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా కొనసాగుతున్న విషయాన్ని ఆయన పూర్తిగా విస్మరించడం బాధాకరం అని ఆవేదన వ్యక్తంచేశారు.

ఒక దురదృష్టకరం ఏమిటంటే వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేసి,దానికి అనుసందానముగా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని చెప్పడం మళ్ళీ ఎలక్షన్‌లు దగ్గరలో ఉన్నాయనే దురుద్దేశ్యంతోనే మళ్ళీ దళితులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నిరూపించుకోవాలని అన్నారు. దేశములో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా 125 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించారని సంతోషపడి చెపుతున్నారు.

కానీ అంబేడ్కర్ జయంతి,వర్ధంతి లకు ఏనాడూ దండ వేయలేదు కాదా ...! దళిత ఎమ్మెల్యేగా ఏనాడైనా అసెంబ్లీలో ప్రశ్నించారా అని అది మీ నైతికతకు వదిలివేస్తున్నామని అన్నారు. పర్వతగిరి మండలంలో నేటి వరకైనా విగ్రహాన్ని నిర్మించారా? గత 9 సంవత్సరాల కాలంలో ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడిన సందర్భం ఉందా? నియోజకవర్గం లో దళితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇచ్చారా?... అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నపుడు ఒక్కో గ్రామానికి జనాభాను బట్టి ఇండ్లు వచ్చాయన్నారు.ఇప్పటికైనా వెంటనే స్పందించి పర్వతగిరి మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కూలిన సరిహద్దు సూచిక బోర్డు - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-తొర్రూరు


తొర్రూరు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత అధికారులు మున్సిపాలిటీ సరిహద్దులను తెలుపుతూ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే వీటిని సరైన రీతిలో ఏర్పాటు చేయక పోవడంతో అవి కూలిపోతున్నాయి. తొర్రూరు మున్సిపల్ పరిధిలో అన్నారం రోడ్డులో ఏర్పాటు చేసిన సూచిక బోర్డు కూలిపోయింది. అధికారులు స్పందించి వీటిని తగినరీతిలో ఏర్పాటు చేసి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





6

జనగామ, మహబూబాబాద్

బుధవారం12.04.2023

పది పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ రమణ బాబా



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో పదవతరగతి పరీక్షల కేంద్రాలను డీఎస్పీ రమణ బాబా, గార్ల-బయ్యారం సిఐ బానోత్ బాలాజీలు స్థానిక ఎస్సై బానోత్ వెంకన్నతో కలిసి మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలో పది పరీక్షలకు గాను ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలను పరిశీలించి పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తుగా ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక దుర్గమ్మ పండుగ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక దుర్గమ్మ పండుగ అని బీఆర్ఎస్ నాయకులు మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండలంలోని దన్నసరి గ్రామ శివారు రేకులతండాలో దుర్గమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గడ్డపై వందలాది జానపద కళలు, కళా రూపాలు, పండుగలు పురుడు పోసుకున్నాయని, ఇక్కడి ప్రజల జీవితాలతో పెనవేసుకున్నాయని అన్నారు. దుర్గమ్మకు బోనం సమర్పించి గ్రామ దేవతలను శాంతింపజేయడం, కోళ్లు, మేకలను సమర్పించడం వంటివి చేయడం వల్ల గిరిజనులలో ఆధ్యాత్మిక పెంపొందుతుందని అన్నారు. మూడేండ్లు,ఐదేండ్లకు వీలును బట్టి కొలవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండేటి శ్రీవాణి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బానోత్ వెంకన్న, ధనసరి ప్రధాన కార్యదర్శి శ్రీను, మంకు యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహణ

కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-బచ్చన్నపేట

పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పక్క ప్రణాళికతో ముందుకు సాగామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేసి పరీక్షా కేంద్రంలోకి ఇతరులను ఎవరిని అనుమతించకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ రోజుతో రెగ్యులర్ పరీక్షలు సజావుగా నిర్వహించామని ఒకేషనల్ పరీక్షలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము, సెంటర్ సూపరింటెండెంట్ సిబ్బంది ఉన్నారు.

నూజీవీడుకు విత్తనాలకు సాటి లేదు



నవతెలంగాణ-కొత్తగూడ

రైతులకు, వారి శ్రేయస్సు కోసం మేలైన విత్తనాలు అందించడంలో నూజీవీడు సీడ్స్‌కు సాటి లేదని నూజివీడు సీడ్స్ ఏఎస్ఎం మురళీమోహన్ అన్నారు. మంగళవారం నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో మండలంలోని దుర్గారం తండాలో డ్రాగన్ ఎన్ఎంహెచ్ 1247 మొక్కజొన్న విత్తన రకంపై బోడ హేమ్లా అనే రైతు రైతు చెలకలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాగన్ విత్తన రకాన్ని వేసిన రైతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ ఎన్నో సంవత్సరాలుగా అధిక దిగుబడులను ఇచ్చే మేలైన విత్తనాలను రైతులకు అందిస్తుందన్నారు. ఈ విత్తనాలు ఇతర విత్తనాలతో పోలిస్తే వర్షాకాలంలో రైతులకు మేలైన బరువు గల గింజలను అందిస్తుందన్నారు. ఈ రకం విత్తనాలు ఎటువంటి కరువు పరిస్థితులనైనా తట్టుకోగలవన్నారు. ఈ కార్యక్రమంలో నూజీవీడు సీడ్స్ ప్రతినిధులు బావ్‌సింగ్, రాజ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య



నవతెలంగాణ-తొర్రూరు

అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని స్థానిక 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి చూపుతో బాధపడుతున్న పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఊరురా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కంటి వెలుగు శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలతో పాటు ఆపరేషన్ చేయించడానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సబితా రాణి, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ వి.భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు గుండాల నర్సయ్య, దొంగరి శంకర్, ధరావత్ జై సింగ్ నాయక్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, బిజ్జాల అనిల్ కుమార్, మంగళపల్లి ఆశయ్య, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు జలగం స్వామి, యూత్ అధ్యక్షుడు తోట అశోక్, ఏఎన్ఎంలు మేరీ, అనురాధ, ఆశ వర్కర్లు, ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్డు పనులు

నవతెలంగాణ -కొత్తగూడ

గ్రామాల అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి సీసీ రోడ్లను మంజూరు చేసింది. ఇట్టి సీసీ రోడ్లను దక్కించుకున్న గుత్తేదారులు తూతూ మంత్రంగా నాసిరకంగా సీసీ రోడ్డు పనులను చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ప్రజలందరూ నాసిరకమైన పనులు ఎందుకు చేశారంటూ ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గంగారం మండలంలోని బావురుగొండ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు పనులను దక్కించుకున్న గుత్తేదారులు వేసిన సీసీ రోడ్లు పది రోజులు గడవక ముందే ధ్వంసం అయిపోవడం, నీళ్లు పోస్తే సిమెంట్ కొట్టుకుపోతుండంటంతో పది కాలాలపాటు నాణ్యతగా ఉండాల్సిన రోడ్లు పది రోజులకే పాడైపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నాసిరకం రోడ్డు పనులు చేసిన గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





ప్రతీ మహిళకు వైద్య పరీక్షలు ప్రభుత్వ ధ్యేయం

డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ మహిళకు వైద్య పరీక్ష నిర్వహించి ఎనిమిది రకాల వ్యాధులను గుర్తించ చికిత్సలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని డిఎంహెచ్వో డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం కురవి పిహెచ్‌సీని ఆయన సందర్శించి మాట్లాడారు. మార్చ్ 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లాలో ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కురవి, అయోధ్య గంగారం, దంతాలపల్లి, తొర్రూరులో ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం ద్వారా ప్రతీ మహిళలను కూడా పరీక్షలు చేయించడం జరుగుతుందని తెలిపారు. వాటిలో క్యాన్సర్ స్క్రీనింగ్, యూరినల్ ఇన్ఫెక్షన్లు, పిసిఒస్ కుటుంబ నియంత్రణ, ఋతుస్రావ సమస్యల నిర్వహణ మోనోపాజ్ నిర్వహణ లైంగిక వ్యాధుల నిర్వహణ,శరీర బరువు నిర్వహణ వంటి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలో మహిళలకు సరియైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు సమగ్ర మహిళా ఆరోగ్య పథకం రూపొందించబడిందని దీని ద్వారా సరియైన స్క్రీనింగ్ వైద్య పరీక్షలు వ్యాధి నిర్ధారణ చికిత్స మందులు పంపిణీ మరియు ఫాలో అప్ సేవలు అందించబడతాయని అన్ని వయసులలో గల మహిళలకు ఎనిమిది రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా ప్రత్యేక దినమున మహిళా ఆరోగ్య సేవలు ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు మందులు నిరంతర రిఫరల్ సౌకర్యం కూడా ఉన్నదని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలని పరిశీలించి మహిళలందరూ కూడా ఈ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దీనికి విస్తృత అవగాహన కల్పించవలసిందిగా ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరి, పీవో ఎంసీహెచ్ వైద్య అధికారి, డాక్టర్ వీరజిత, డీపీఎం రుక్మోద్దీన్ ఆశలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలందరూ కుట్టు శిక్షణలో ప్రతిభ కనబరిచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణలో భాగంగా మొదటి విడతలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు శిక్షణ పత్రాలతో పాటు కుట్టు మిషన్లను జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి ఉచిత కుట్టు శిక్షణతో పాటు కుట్టు మిషన్లను అందిస్తున్నామని అన్నారు. ఉచిత కొట్టు శిక్షణలో మూడు విడతలుగా మహిళలందరికీ అవకాశం ఇస్తామని, మహిళలు ఆందోళన చెందరాదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు, రాంబాబు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు గిరగాని సుధ, ఏపీడి నూరొద్దీన్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం రాచకొండ రమణాచారి, సీసీలు వెంకటేశ్వర్లు, అనురాధ, శోభ, వెంకటయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు వెళ్లే వారికి పక్కా ఏర్పాట్లు చేపట్టండి

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 14వ తేదీన హైదరాబాదులో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు జిల్లా నుండి వెళ్లేవారికి పక్కా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏప్రిల్ 14 వ తేదీన హైదరాబాదులో పెద్ద ఎత్తున నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా నుండి తరలించేందుకు చేపడుతున్న ప్రణాళికను అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 18 బస్సులు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సుదూర మండలాలకు ఒకరోజు ముందే అనగా 13వ తేదీ రాత్రి ఆయా మండల కేంద్రానికి బస్సులు చేరుకోవాలని అన్నారు. దగ్గరగా ఉన్న మండలాలు 14వ తేదీ ఉదయం నాలుగున్నర గంటల వరకు బస్సులు చేరుకునే విధంగా ఆర్టిఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుండి వేసే బస్సులకు తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లను నియమించాలన్నారు.

ప్రతి బస్సుకు ఇద్దరు నోడల్ అధికారులుగా ఉంటారని ఒకరు జిల్లా మండలాధికారిగా మరొకరు పోలీస్ అధికారి ఉంటారన్నారు. ప్రతి బస్సులో 50 మంది సీటింగ్ కెపాసిటీ వరకు పాసులు జారీ చేయాలని జారీ చేసిన వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం నాణ్యమైన ఆకుకూరలతో భోజనం సాయంత్రం స్నాక్స్ తిరుగు ప్రయాణం రాత్రి వేళల్లో డిన్నర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి బస్సులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని మజ్జిగ ప్యాకెట్స్ ఏర్పాటు చేయాలని సమృద్ధిగా త్రాగునీరు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.మహిళా ప్రతినిధులు ఉన్న బస్సులకు తప్పనిసరిగా ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు నియమించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని సజావుగా జరిగే విధంగా అధికారులు పర్యవేక్షిస్తూ విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, ఆర్‌డివోలు కొమరయ్య, రమేష్, ఉద్యాన అధికారి సూర్యనారాయణ పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, డిఆర్‌డిఓ సన్యాసయ్య, పంచాయతీ అధికారి దన్‌సింగ్, ఆర్టిఏ రమేష్ రాథోడ్, ఆర్టీసీ డిపో మేనేజర్ జై.విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి : ఈదురు ఐలయ్య

పెద్దవంగర : హైదరాబాద్‌లో ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణకు మండలం నుండి నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర రాజధాని నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నిర్మించడం పట్ల సీఎం కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల భాస్కర్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, ఎర్ర వెంకన్న, దంతలపెల్లి ఉపేందర్, దంతలపెల్లి సాయిలు, దంతలపెల్లి రవి, గద్దల వెంకన్న, కుందూరు వెంకన్న సుంకరి అంజయ్య, బానోత్ వెంకన్న, దుంపల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి : హుస్సేన్



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో విద్యార్థులకు రాజేశ్వరి ఆర్థిక సహాయంతో నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ గైడ్స్ మంగళవారం అందజేశారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూయ విద్యార్థుల పదవ తరగతి పరీక్షలు ముగింపు సమయంలో విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో వారికి నచ్చిన సబ్జెక్టు వెంచుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇతరులు చెప్పిన విధంగా కాకుండా తనకు ఏదైతే సబ్జెక్టు నచ్చుతుందో దానిపై దృష్టి సారించాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక వ్యక్తి సైకాలజీ బుక్స్ చదవాలని అన్నారు. చాలామంది ఈ రోజులలో ఎమోషనల్‌గా భావోద్వేగానికి గురవుతున్నారని, టీవీలు, సినిమాలు, సోషల్ మీడియా, వాట్సప్‌లో కొన్ని సమాచారాలు విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని వాటిని కొన్ని తగ్గించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి సైంటిస్టు, లోకో పైలట్, ఐఏఎస్, ఐపీఎస్, మిల్ట్రీ, ఉన్నత పదవులను మహిళలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, అధ్యాపకులు మమత, సరిత, సాధన, బేబీ సునీత, హిమబిందు, జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్,ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ రాజేశ్వరి, స్టేట్ ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లి ఉమేష్, జిల్లా సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గార వీరస్వామి, గంటల సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కసాయి తండ్రి అరెస్ట్



నవతెలంగాణ-పాలకుర్తి

భార్యాభర్తల కుటుంబ కలహాలతో కన్న కూతుర్లని చూడకుండా తంసప్‌లో విషం కలిపి పెద్ద కుమార్తె చావుకు కారకుడైన కసాయి తండ్రి గుండె శ్రీనును అరెస్ట్ చేశామని వర్ధన్నపేట ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడూరు గ్రామ శివారు జానకిపురం గ్రామానికి చెందిన గుండె శ్రీను ధనలక్ష్మి దంపతులకు నిత్యం కుటుంబకలహాలు రావడంతో అభం శుభం తెలియని చిన్నారి ప్రాణం తీసిందన్నారు. కుటుంబ కలహాలతో భార్య కుమారున్ని తీసుకొని పుట్టింటికి వెళ్ళగా కుమార్తెల బాగోగు చూసుకోవడం కష్టంగా ఉందన్న నెపంతో పెద్ద కుమార్త నాగ లక్ష్మి (9), రెండవ కుమార్తె నందినీ (6) లను చంపాలని తండ్రి గుండె శ్రీను వేసుకున్నపథకం ప్రకారం విషం పెట్టి చంపాలని నిర్ణయించుకున్నాడని తెలిపారు. అనుకున్న ప్రకారం ఈనెల 6న తంసప్‌లో విషం కలిపి చిన్నారులకు బలవంతంగా ఇచ్చాడని తెలిపారు. విషం తాగిన చిన్నారులు అస్వస్థకు గురికావడంతో జనగామ ఆసుపత్రికి తరలించారని, పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారని తెలిపారు. చికిత్స పొందుతూ పెద్ద కుమార్తె మృతి చెందగా చిన్న కుమార్తెకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. నిందితుడి భార్య ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు శ్రీను ఉపయోగించిన క్రిమిసంహార మందు డబ్బాతో పాటు విషం కలిపిన తమ్సప్ కూల్‌డ్రింక్ అతని ఇంటి దగ్గర స్వాధీనపరచుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్,ఎస్సై తాళ్ల శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుల్‌లు నరేష్, నవీన్, యాకాంబరం పాల్గొన్నారు.

బాలుడి కాలికి నిప్పటించిన కేసులో అరెస్ట్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని కొత్తపల్లిలో గత శుక్రవారం జరిగిన ఘటనలో భాగంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. వివరాలు..అదేగ్రామానికి చెందిన గట్టు సతీష్, సౌజన్య కుమారుడు మనూష్ కాలికి కాటన్ కట్టి, నిప్పటించి కాల్చిన నేపథ్యంలో తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిందితులైన జిట్టే రాజు, మరొక మైనర్ బాలురను మంగళవారం అరెస్టుచేసి, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్లలో ఓ మహిళపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన అదే గ్రామనికి చెందిన నరేష్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే.జగదీష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన పోలోజు కుమారస్వామి వృత్తి రీత్యా వడ్రంగి, అదే గ్రామానికి చెందిన ఏరుకొండ ప్రవీణ్ ఇంట్లో వడ్రంగి పనులను చేసి వచ్చాడు. ఇది మనసులో పెట్టుకుని ఎరుకొండ నరేష్ అనే వ్యక్తి కుమారస్వామి ఇంటికి వచ్చి అతని భార్య సునితతో వాగ్వాదానికిదిగి నాకు పడని ప్రవీణ్ ఇంటికి వచ్చి వడ్రంగి పని ఎందుకు చేస్తాడని కుమారస్వామి నీ చంపుతా అనుకుంటూ పొలజు సునీతని కత్తితో విచక్షణ రహితంగా పొడవగా అరుపులువిని ఇంటి వెనుకాల ఉన్న తన కుమారుడు చుట్టూ పక్కల వారు రాగా వారిని కూడా కత్తితో భయపెట్టి పారిపోయాడని, రక్తపు మడుగులో ఉన్న సునితని ఆసుపత్రికి తరలించారని, కుమారుని ఫిర్యాదు మేరకు నరేష్‌పై అత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కంటివెలుగు కార్యక్రమం ప్రజలకు ఒక వరం : సర్పంచ్



నవతెలంగాణ-గార్ల

ప్రజల కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సీఎం కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒక వరం లాంటి దని సర్పంచ్ నునావత్ జ్యోతి నరసింహ నాయక్ అన్నారు. ప్రభుత్వ అధ్వర్యంలో నడుస్తున్న కంటి వెలుగు కార్యక్రమ క్యాంప్‌ను మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎంపిటీసి ధనియాకుల రాజకుమారితో కలిసి ప్రారంభించారు. కంటివెలుగు కార్యక్రమంలో కంటి చూపు సమస్య ఉన్న వారని వైద్యులు పరీక్షలు జరిపి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నారని, పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిహెచ్.ఎల్లయ్య, వైద్యులు అవినాష్, తిరుపతి, రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి జి.లలిత, ఎఎన్‌యంలు మాధవి, కవిత, గ్రామ పెద్దలు శ్రీనివాస్, బిక్షం, ఆశ వర్కర్లు రమణ, నాగరత్నం, సత్యవతి, అంగన్ వాడీ టీచర్లు వసంత, భాగ్య లక్ష్మీ పాల్గొన్నారు.

కవి సమ్మేళనం వ్యాసరచన పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాదులో 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భం పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 12వ తేదీన కవి సమ్మేళనం, 13వ తేదీన వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేసినందున కవులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కోరారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించే కవి సమ్మేళనం ఈనెల 12వ తేదీన ఉదయం 11గంటలకు కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, 13వ తేదీన కళాశాల స్థాయిలో విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం 11 గంటలకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ తూర్పాటి శ్రీలత, రికార్డ్ అసిస్టెంట్ వీరేందర్ పాల్గొన్నారు.

కూలీ మృతి ఘటనలో వ్యక్తి రిమాండ్



నవతెలంగాణ-పెద్దవంగర

కూలీపై విచక్షణ రహితంగా దాడి చేసి, అతని మృతికి కారకుడైన నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తొర్రూరు సీఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కేసు వివరాలను ఎస్సై రాజుతో కలిసి వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన దుర్సోజు మురళి (55) కుల వృత్తి వడ్రంగితో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ముత్తినేని రాములుకు ఇటీవల కూలీ పనులకు వెళ్లాడు. మురళి కూలీ డబ్బులు ఇవ్వాలనిఈ నెల 6న రాత్రిపూట అడిగాడు, దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో తాగి ఉన్న మురళి, రాములుకి చెందిన ప్రైవేటు బస్సు అద్దాలు పగలగొట్టాడు. కోపోద్రిక్తుడై రాములు కర్రతో మురళిపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అతను ఈ నెల 7న మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి దుర్సోజు ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందుతుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

దొంగతనాల నివారణకు అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-గూడూరు

వేసవి కాలంలో ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున నివారణ చర్యలు భాగంగా గూడూర్ పోలీసుల, ఎస్ఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇటీవల పలు వరుస దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. నివారణలో భాగంగా గూడూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆటో మైకు ఫ్లెక్సీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అపరిచిత వ్యక్తులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ముఖ్యంగా ఇంటి నుండి బయటకు వెళ్లే గ్రామంలో తప్పనిసరిగా పలు జాగ్రత్తలు పాటించాలని విలువైన వస్తువులు ఆభరణాలు నగదు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఎక్కడైనా సంఘటనలు జరిగినట్లయితే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఐలయ్య, కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు డాక్టర్ తాడికొండ రాజయ్యని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన లింగాల గణపురం మండల టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, నవాబుపేట కోదండ రామస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తీగల శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు. మంగళవారం గ్రామంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఫేస్-2 కార్యక్రమాలను అమలు పరచుటలో మూడు రోజుల శిక్షణకార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీలో వార్షిక్య ప్రణాళిక తయారు చేయుటకు శిక్షకులకు పది టీములుగా ఏర్పడి గ్రామంలోని అన్ని గృహాలను సర్వే చేయడం జరిగిందని ఈ సర్వేలో ప్రతి గృహంలో మరుగుదొడ్డి సదుపాయం ఉందా లేదా తడి పొడి చెత్త ఇంటి వద్ద వేరు చేస్తున్నారా ఇంకుడు గుంత సదుపాయం ఉందా ఇలాంటి మొదలైన అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే చేసి టీం వారిగా ప్రజెంటేషన్ ఇచ్చారని దీనితోపాటు ఒక స్వచ్ఛ గృహాన్ని ఎంపిక చేసి గ్రామపంచాయతీ తరుపున సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ సమన్వయకర్తలు సి హెచ్.రవికుమార్, పి.శ్రావణ్, ఎంపీవో గౌస్, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





గిరిజన యూనివర్సిటీకి

మోక్షం ఎప్పుడో ?

- సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ దాదాపుగా ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటకై జీఓ జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు తరగతులు ప్రారంభం కావడానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని ములుగు నియోజకవర్గ ప్రజానీకంతో పాటు విద్యార్థి లోకం ఆలోచనలో పడిందనీ సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూమి, అటవీ భూమిల సర్వే నంబర్ 837, 53/1లలో 337 ఎకరాల భూమిని సేకరించి తరగతులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తే నల్లేరు మీద నడకవలె కేంద్ర ప్రభుత్వం పట్టించు కోవట్లేదన్నారు. యూనివర్సిటీ కొరకు ప్రతిపాదనలు పూర్తి అయినప్పటికీ కొంతమంది వారి స్వార్థం కోసం ములుగు జిల్లాల్లో ఏర్పాటు చేయవలసిన యూనివర్సిటీని వేరే జిల్లాలకు తరలించే విధంగా శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇటీవల బిజెపి నాయకులు ములుగు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసలే కేంద్ర ప్రభుత్వానికి భూమిని అప్పజేయడం లేదని అందుకే యూనివర్సిటీ ఏర్పాట్లులో జాప్యం జరుగుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఏది ఏమైనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి వెంటనే జాతకం కావడానికి పరిస్థితులను ఆలోచించి తక్షణమే ములుగులో గిరిజన యూనివర్సిటీ ప్రారంభించి తరగతులను కూడా ప్రారంభించాలని అన్నారు. తద్వారా నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదవలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఉపయోగం ఉంటుందన్నారు. అధికారులు ఆలోచన చేసి రానున్న జూన్‌లో జాకారంలోని వైటిసి భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు.



15న నిరుద్యోగ మార్చ్...

- విజయవంతం చేయాలి : బీజేపీ

నవతెలంగాణ-చిట్యాల

ఈనెల 15న వరంగల్ లో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నిరుద్యోగుల భవిష్యత్తును కాలరాసిన తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. కష్టపడి చదువుకొని అర్హులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని వారి జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. అందుకు కారణమైన మంత్రి కేటీఆర్ ను వెంటనే భర్త రఫ్ చేయాలని అన్నారు. నష్టపోయిన నిరుద్యోగులు అందరికీ లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని, పేపర్లో లీకేజీకి కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని అన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు కంచ కుమారస్వామి బిజెపి సీనియర్ నాయకులు గుండసురేష్ సీనియర్ నాయకులు సాదా సదానందం మండల ఉపాధ్యక్షుడు పేరుమండ్ల రాజు భూత్అధ్యక్షులు తిరుపతి సింగనవెన తిరుపతి శక్తి కేంద్ర ఇంచార్జి చింతల రాజేందర్ కల్వచర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : ఈనెల 15 తేదీన హన్మకొండ లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి నిరుద్యోగులు అందరూ కలిసి విజయవంతం చేయాలని. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పోటీ పరీక్షలకు ప్రీపెర్ అవ్వుతున్న నిరుద్యోగులందరూ కలిసి కట్టుగా విజయవంతం చేయాలన్నారు.

మహదేవపూర్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ బండి సంజయ్ పిలుపుమేరకు టీఎస్‌పీఎస్‌సీ పరీక్ష పత్రాలు లీకేజీ లో భాగంగా చలో వరంగల్ నిరుద్యోగ మార్చ్15వ తేదీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వివిధ మండలాల , గ్రామాల నుంచి యువకులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని బీజేవైఎం మహదేవ్ పూర్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ రావు కోరారురు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అగత్యాలను విద్యార్థులకు నిరుద్యోగులకు జరిగే అన్యాయాలపై వరంగల్ గడ్డపై సంజయ్ నిరుద్యోగుల తరఫున నిరసనలకు పిలుపు ఇవ్వడం జరుగిందన్నారు. అధిక సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చెత్తా, చెదారంతో నిండిన బొగ్గులవాగు కాల్వలు ?

- కాల్వకు పొంచివున్న ప్రమాదం
- ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రభుత్వం చెరువులు,కుంటలు, చిన్నతరహా ప్రాజెక్టులపై నీటి సంఘాల చైర్మన్ పదవులను తొలగించడంతో చెరువు,,కుంటల, ప్రాజెక్టుల అభివద్ధిని గాలికొదిలేశారు. దీంతో ఆయకట్టు రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు.ఇందుకు నిదర్శనమే మండలంలోని ఎడ్లపల్లి అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా ప్రాజెక్టు అయిన బొగ్గులవాగు ప్రాజెక్టు ఇరువైపులా ఉన్న కాల్వలు చెత్తా, చెదారంతో నిండిపోయాయి.దీంతో పొలాలకు వెళ్లే నీటికీ చెత్తా, చెదారం తట్టుకొని కాల్వలకు పోచమ్మ వద్ద భారీగా గండిపడే ప్రమాదం పొంచివుంది. ప్రాజెక్టుపై పర్యవేక్షణ చేయాల్సిన ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు.బొగ్గులవాగు ప్రాజెక్టు ఆయకట్టు సుమారు 7వేల ఎకరాలు ఉండగా రుద్రారం, ఎడ్లపల్లి, కొయ్యూర్, కొండంపేట,వల్లే%శీ%కుంట, గంగారాం,రేగులగుడెం, శంకరంపల్లి గ్రామాల్లోని పంట పొలాలకు కాల్వల ద్వారా నీరు సరఫరా అవుతుంది. కాల్వల్లో చెత్తా చెదారం శుభ్రం చేయాలని ఆయకట్టు రైతులు గ్యాంగ్ మేన్స్ మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని కాల్వలు శుభ్రం చేసి,ప్రమాదకరంగా ఉన్న కాల్వకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



మరమ్మతులు చేస్తాం : ఏఈ రాంచందర్

బొగ్గులవాగు ప్రాజెక్టు కాల్వ ప్రమాదంలో ఉందని రైతులు మాదష్టికీ తీసుకవచ్చారు.త్వరలో చెత్త,చెదారం తొలగించి, మరమ్మతులు చేస్తాం.







భారత ప్రథమ సామాజిక తత్వవేత్త సమన్యాయ సత్యశోధకుడు జ్యోతిరావు పూలే

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

నవతెలంగాణ- ములుగు

భారతీయ సామాజిక సంస్కర్త కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధారణకు కృషి చేసిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సమాన హక్కులు పొందడానికి అణగారిన వర్గాల అభ్యున్నతికై కృషి చేసిన సామాజిక సంఘసంస్కర్తగా గుర్తింపు పొందారని అఅన్నరు. అతని భార్య సావిత్రిబాయి పులే దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని భారత దేశంలో బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి దపంతులు పూలే అన్నారు. విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా వారేనని చెప్పారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ అభ్యున్నతి వైపు నడవాలని కోరారు. అదనపు ఎస్పీ సదానందం, డిసిఆర్బి డిఎస్పి సుభాష్ బాబు, సిఐలు రవీందర్ శ్రీనివాస్, ఆర్ఐ లు సిహెచ్ వెంకట నారాయణ, కిరణ్, డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ నిర్మల, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం : తస్లీమా

సమానత్వం సమసమాజ నిర్మాణం కోసం, అంటరానితనం, కుల వివక్షతపై 2 వందల ఏండ్ల క్రితమే పోరాటం చేసిన సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు నిర్వహించారు, ఆయన చిత్రపటానికి పూలమాలతో తస్లీమా పుష్పాంజలి ఘటించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ కుల,లింగ వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడుతాయనే పూలే ఆలోచనలు నేటికీ అనుసరణీయమైనవన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, సమాజంలో అన్ని రంగాలలో సమానత్వంతో జీవించాలని, అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడి,మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేజీవితం ఆదర్శనీయమని తస్లీమా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రిజిస్ట్రేషన్ దారులు, తదితరులు ఉన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

గోవిందరావుపేట : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మండలంలోని పస్రా గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బీసీ సంఘ నాయకుడు కంచర్ల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి హాజరై మాట్లాడారు.సమాన విద్యాసాధన రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ ఎత్తివేత బీసీలకు జనాభా దమాషా ప్రకారం సకుల సామాజిక రంగాలలో రిజర్వేషన్లు, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు ఇలా అనేక రంగాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా సంఘ నాయకులు బీసీ సంఘాల నాయకులు సెగ్గోజు రవీంద్ర చారి.మడిపల్లి శ్యాంబాబు,తిక్క దుర్గారావు,వసుల సమ్మయ్య,తోకల రాంబాబు, నీలాల మల్లేష్, సుంచు యాకూబ్, మడిపల్లి వెంకటేష్, పెరుగు అజాద్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే 196వ జయంతి వేడుకలను చీఫ్ ఇంజనీర్ ముస్కాల సిద్ధయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ. నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కషి చేశాడన్నారు. పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి ఎంతో కషి చేశాడన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మా పులే దేశంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడాన్నారు. అడ్మినిస్ట్రేటివ్ పివివి మురళి మోహన్, ఎస్ఇ ఓంఅండ్ఎంఅండ్ ఐవీఎల్ కోటేశ్వరరావు, ఎస్ఈ ఓం అండ్ ఏం-2 ప్రకాష్, ఎస్ఇ సీహెచ్ ప జే రామకృష్ణ, ఎస్ఈ సివిల్ రామముత్యాలరావు, డిప్యూటీ సీసీ ఆనంద్ బాబు, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు, కుల సంఘాల నాయకులు, అన్ని ట్రేడ్ యూనియన్, అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

మల్హర్‌రావు : మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన తాడిచెర్ల, కొయ్యూర్ గ్రామాల్లో బిసి సంఘము, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. బీసీ సంఘం నాయకులు విజయగిరి సమ్మయ్య, ఓదేల బ్రహ్మచారి, పావురాల ఓదేలు, రామన్న,తిరుపతి, లక్ష్మన్, ఎమ్మార్పీఎస్ నాయకులు కేశారపు నరేశ్, వెంకటేష్,శ్యాం,ఓదేలు, మల్లేష్, సురేష్, రాహుల్ పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో

కాటారం: మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఎంపీపీ సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పండ్లు, సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతీరావు గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారని ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని తెలిపారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించడంతోపాటు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంత్రి మధు, బహుజన నాయకులు మాజీ ఎంపిటిసి కుమ్మరి అశోక్, గాదె రమేష్, విక్రమ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ్డు రాజబాబు, మేకల అప్పి, ఉపాధి హామీ ఏపీఓ వెంకన్న, కార్యాలయ ఉద్యోగులు దేవేందర్ రెడ్డి, విద్యనాథ్, రవళి పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో

కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ కూడలి లో మహాత్మ జ్యోతి రావు పూలే 196వ జయంతిని బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమనికి అతిథిలుగా బిఎస్పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కండుగుల రాజన్న, నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సమాజంలోని అంటరానితనం రుగ్మతలను పారద్రోలడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. నేటి యువకులు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కులచ లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివద్ధి చెందుతారని చాటిచెప్పిన మహానుభావుడు పూలే అన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మహేందర్, బీఎస్పీ పలిమెల మండల అధ్యక్షుడు కలుగూరు వెంకట్, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, నాయకులు జాడి భాస్కర్,చిట్యాల నాని పాల్గొన్నారు

బహుజనులకు స్ఫూర్తి జ్యోతిరావు పూలే..

మహదేవపూర్ : మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఆవరణలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బహుజనుల స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతిని బీసీ సంఘం సీనియర్ మండల నాయకులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం ప్రజాప్రతినిధులు,ప్రజా సంఘాల నేతలు,నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజం బాగుకోసం శ్రమించినవారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటారనడానికి నిదర్శనమే మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో, ఆయన ఆశయ సాధనలో నడుచుకోవడమే మన జాతి కర్తవ్యం కావాలని అన్నారు. జ్ఞానం ద్వారానే సమాజం బాగుపడుతుందని నమ్మి బహుజన బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి తన భార్య సావిత్రి బాయి పూలే ను గురువుగా తీర్చిదిద్ది విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని వక్తలు కొనియాడారు. ఎంపీపీ బి రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ,ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,మాజీ సర్పంచ్ కోట రాజబాపు,పంచాయతీ పారిశుధ్యం స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య,బీసీ సంఘం సీనియర్ మండల నాయకులు గుజ్జెటి శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, దళిత ప్రజా సంఘాల నాయకులు బుర్రి శివ రాజ్, మోతె సాంబయ్య, మెరుగు లక్ష్మణ్, బెల్లంకొండ సురేష్, తుడిచెర్ల దుర్గయ్య, వావిల్ల సమ్మయ్య, రెవెల్లి రాజశేఖర్, డబ్బేట రవీందర్, ధీకొండ మల్లేష్, మోటం వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం, పొలిటికల్ సైన్స్ విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే 197 జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం కుల వ్యవస్థ నిర్మూలన కోసం పూలె దంపతులు చేసిన సేవలను కొనియాడారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి రమేష్, విజయకుమార్, మున్నయ్య, డాక్టర్ శ్రీనివాస్ పరుశరాములు, రమేష్, రాజేందర్, రజిత.ఆశ్ర రవీందర్, మహేష్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూరారం గ్రామంలో

మండలంలోని సూరారం గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గ్రామ యువకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. యువకులు శివ, చందు , వీరయ్య, దేవేందర్, రంజిత్, అభిషేక్ ,మధు ,లడ్డు, శ్రావణ్ పాల్గొన్నారు

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...

చిట్యాల : దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వం పాటించాలని ప్రజల మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పుల్ల మల్లయ్య మాట్లాడుతూ వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అబివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసిన పోరాట యోధుడని అన్నారు. విద్యను అందించేందుకు వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే అని కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఇన్‌చార్జి సర్పంచి పూర్ణ చందర్ రావు, ఎంపీటీసీ-1 కట్కూరి పద్మ నరేందర్, ఏవైఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, ఏవైఎస్ మండల నాయకులు గుర్రం రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, సరిగొమ్ముల రాజేందర్ గుర్రం తిరుపతి, కట్కూరి రమేష్, నేరేల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

మంగపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మహాత్మా జ్యోతి భాపూలె 196వ జయంతిని మంగళవారం మండలంలోని ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్క యువజన సంఘాలు, జ్వాలా యూత్, ట్రస్ట్, నేతకాని, యువజన, మహిళా సంఘాలతో పాటు బీజేపీ నాయకులు పాల్గొని పూలే ఆశయ సాధనకు కషి చేస్తామని ప్రతినభూనారు. అనంతరం మాట్లాడుతూ 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించిన పూలే దంపతులు పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించి అంటరానితనాన్ని రూపుమాపారని కొనియాడారు. పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, ధీగొండ కాంతారావు, బసారికారి హరికష్ణ, కోడెల నరేష్, గుగ్గిళ్ల సురేష్, కస్ప ముకుందం, ఆత్మకురి సతీశ్,బొడ బొర్రయ్య, ఎర్రావుల రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్, బోడ శ్రీను, శశికుమార్, బీజేపీ నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లోడే క్షనివాస్ గౌడ్, లొంక రాజు, దంతనపల్లి నరేందర్, చీకట్ల యాకస్వామి, సాధనపెల్లి సమ్మయ్య, జవంగుల రవీంద్ర, శ్రీనివాసచారి, కల్తీ రామకష్ణ, రామటెంకి సమ్మయ్య, లోడిగా మధుకర్, బూర నవీన్, ఈక సురేష్ లు పాల్గొన్నారు













ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉత్తర యుద్ధం సాగించారు. మంగళవారం మండలంలోని మహేశ్వరం, లక్నెపెల్లి గ్రామంలోని పోస్టాఫీస్ వద్ద 1500ల మంది జాబ్ కార్డుదారులు కేంద్ర మంత్రికి ఉత్తర యుద్ధం కార్యక్రమం ద్వారా పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు ఉపాధి హామీ పథకం కూలీలు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతూ పోస్టు చేశారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం కూలీలకు పనిదినాలు కల్పించడంతో పాటు రైతులకు పెట్టుబడి భారం తగ్గించడానికి వెంటనే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ గోపాల్ రెడ్డి, లక్నెపెల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబు, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో బిజెపి ప్రభుత్వం ఉందని పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖానాపురం, మనుబోతుల గడ్డ గ్రామాల పరిధిలోనీ రైతులు, ఉపాధి హామీ కూలీలు గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ కి సందేశాన్ని పోస్ట్ కార్డుల ద్వారా తపాలలో పోస్ట్ చేసి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ మహాత్మాగాంధీఉపాధిహామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య కుంచారపు వెంకట రెడ్డి, రెడ్డి నాగార్జున రెడ్డి, వల్లెపు శీను, మనుబోతుల గడ్డ సర్పంచ్ వల్లపు సోమయ్య, ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమారస్వామి గ్రామ ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లబెల్లి :నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నందిగామ, రేలకుంట గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రికి ఉత్తరాల ద్వారా నిరసన తెలిపి గ్రామాలలో ఉత్తర యుద్ధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, నందిగామ సర్పంచ్ నాగులగని శైలేంద్ర నాగేశ్వరరావు, రేలకుంట సర్పంచ్ సిద్దూరి రత్నాకర్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాములు, ప్రజలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని మండలంలోని జల్లి, లింగగిరి, బాపు నగర్ గ్రామాల పరిధిలో రైతులు ఉపాధి హామీ కూలీలు తపాలా కార్డుల ద్వారా గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి సందేశాన్ని తాపాలు పోస్ట్ చేసి మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కంది కిష్టారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పై కేంద్రంలో పెత్తనం చేస్తున్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఉత్తర యుద్ధ%శీ% ద్వారా కేంద్ర%శీ% పై యుద్ధం తగ్గేదే లేదని అన్నారు. ఉపాధి హామీ నిధుల నుండి 30 కోట్లు కోత విధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ,అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి,క్లస్టర్ ఇంఛార్జీలు కేతిడి వీరారెడ్డి,తూటి శ్రీనివాస్,కంది కష్ణ చైతన్య రెడ్డి,తొగరు చెన్నారెడ్డి,బోడ బద్దు నాయక్,మండల నాయకులు భూక్య లింగం నాయక్,లింగగిరి ఎంపిటిసి పరకాల లక్ష్మీరాజన్న,బాపునగర్,తోపనగడ్డ తండా సర్పంచ్ సర్పంచులు మంగమ్మమేగ్యా నాయక్,బానోతు శ్రీను,ఉప సర్పంచులు రాజశేఖర్,వెంకన్న,శోభన్,గ్రామ పార్టీ అధ్యక్షులు డప్పు వీరన్న,మాధారపు శ్రీను,జక్క రవి,నాయకులు గుగులోతు కష్ణ,యాట శ్రీను,ఫీల్డ్ అసిస్టెంట్లు,కూలీలు,రైతులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో హసన్‌పర్తి లయన్స్ క్లబ్ పాత్ర కీలకం

లయన్స్ జిల్లా గవర్నర్ నడింపల్లి వెంకటేశ్వర్‌రావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజా సేవలో హసన్‌పర్తి లయన్స్ క్లబ్ పాత్ర కీలకమని లయన్స జిల్లా గవర్నర్ ఎలక్ట్ లయన్ నడింపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పాతమార్కెట్ వీధి శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో లయన్స్ క్లబ్‌ఆఫ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా గవర్నర్‌ల సన్మాన కార్యక్రమం జరిగింది. క్లబ్ అధ్యక్షులు గంట బాలకష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా గవర్నర్‌లను హసన్‌పర్తి పురవీధుల్లో కోలాటాల నత్యంతో లయన్స్ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా గవర్నర్ ఎలక్ట్ లయన్ నడిం పల్లి వెంకటేశ్వరరావు, మొదటి ఉప జిల్లా గవర్నర్ ఎలక్ట్ కుందూరు వెంకట్ రెడ్డి, రెండోవ ఉప జిల్లా గవర్నర్ ఎలక్ట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యాలను ఘనంగా సన్మానించారు. అనంతరం 2క్వింటాళ్ళ బియ్యం, 40కుర్చీలు, 40చీరలు, 5 సీలింగ్ ఫ్యాన్‌లను అవసరార్దులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడర్షిప్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ దీవి అజిత్ కుమార్, జోన్ చైర్మన్ గంగారపు రజనీకాంత్, శ్యాంసుందర్, కపాకర్, చెన్నూరు శ్రీనివాస్, సంపత్, నాగమల్ల సుదీర్, యాదగిరి, చిలగానీ మోహన్, రాజేందర్, 66వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్

మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన కేతపాక రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి విషయం తెలిసిన బీఆర్ఎస్ నాయకులు రఘు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, ఎంపీపీ కేతపాక సునితరాజు, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్, మాజీ జడ్పీటీసీ సుభాష్‌గౌడ్, శ్రీనివాస్, మధన్, భగత్, శ్రీనివాస్,సూరయ్య, శంకర్ తదితరులున్నారు.

భూములు కోల్పోతున్న రైతులతో అధికారుల సమీక్ష

పర్వతగిరి : మండలం లోని చింత నెక్కొండ, ఏనుగల్లు గ్రామాల రైతులు నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే లో కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే దిశగా జిల్లా రెవెన్యూ అధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ మహేందర్ జీ బాధిత రైతులకు నష్టపరిహారం అందించేందుకు స్పందించి బాధిత రైతుల నుండి అభ్యతరాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ కోమి అజ్మీరా, జడ్ పి టి సి బానోతు సింగులాల్, ఏనుగల్లు గ్రామ సర్పంచ్ దంశెట్టి సంధ్యారాణి, చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ గటిక సుష్మ, ఎంపిటిసి లు కోల మల్లయ్య, బానోతు భాస్కర్, మౌనిక,సుభాషిణి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నరసింగం సభ్యులు,ఆయా గ్రామాల వి ఆర్ ఏ లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో మంగళవారం అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నిర్మించిన నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎం ఎల్ ఏ ఆరూరి రమేష్ ఆవిష్కరించారు.అనంతరం గ్రామంలో కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం, పల్లె ప్రకతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, ఐ మా క్స్ లైట్స్,సి సి రోడ్లు ఎం ఎల్ ఏ రమేష్ ప్రారంభించి 1కోటి 50 లక్షల రూపాయల తో అన్నారం దర్గా చెరువు కట్ట సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కమల జెడ్పీటీసీ సింగుగులాల్,మాజీ జడ్పీటిసి లు మేడిశెట్టి రాములు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ ,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ మునుకుంట్ల యశోద,మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

గుడుంబా అమ్మకాలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎవరైనా గుడుంబా విక్రయాలు జరిపిన,తయారు చేసిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పరకాల ఎక్సైజ్ సీఐ జగన్నాధరావు హెచ్చరించారు.మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన రాసమల్ల సాయికిరణ్ గుడుంబా విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. తహసిల్దార్ సురేష్ కుమార్ ముందు హాజరు పరిచి 2లక్షల పూచికత్తు, 2సంవత్సరాల జైలు శిక్ష కు బైండోవర్ చేశారు. తన ప్రవర్తనను మార్చుకుంటానని తిరిగి గుడుంబా అమ్మకాలు జరిపినా వ్యాపారం చేసిన బైండోవర్ కేసులో తిరిగి జైలుకు పంపవచ్చని ఒప్పందంపై రాసమల్ల సాయికిరణ్ సంతకం చేశారు. అలాగే ముద్దయి అక్షరాల రూ.1లక్షరూపాయలు ప్రభుత్వానికి చెల్లించారు. వ్యక్తిగత పూచికత్తుపై తహసిల్దార్,ఎక్సైజ్ సీఐ వదిలిపెట్టారు. అనంతరం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి రవాణా చేసిన, తయారుచేసిన పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పద్మ,సిబ్బంది లక్ష్మణాచారి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువత హక్కుల కోసం టి సేవ్

వైయస్సార్ టిపి హనంకొండ జిల్లా అధ్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఉద్యమంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన సర్కారు కళ్లు. తెరిపించేలా పోరాటం చేస్తామని వైయస్సార్ టీపీ హను మ కొండ జిల్లా అధ్యక్షులు మారం రెడ్డి కౌటిల్ రెడ్డి అన్నారు. రాజకీయాలు, సిద్ధాంతాలు పక్కన పెట్టి,తెలంగాణ బిడ్డల ఉద్యోగాల పోరాటం చేయాల్సిన టీ సేవ్ బ్రోచర్ పార్టీ ఆఫీస్ లో నయీమ్ నగర్ లో టీ సేవ్ బ్రోచర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా మారం రెడ్డి కౌటిల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యువత, విద్యార్థుల హక్కులు, భవిత కోసం టీ సేవ్ పేరుతో ఉమ్మడి వేదిక ఏర్పాటు చేశామన్నారు. బిస్వాల్ కమిటీ రాష్ట్రంలో 1.91 లక్షల ఉద్యోగాలు: ఖాళీగా ఉన్నాయని చెబితే సీఎం కేసీఆర్ అసెంబ్లీలో 800 వేల కొలువులు, భర్తీ చేస్తామని రెండేళ్ల క్రితం చెప్పి ఇప్పటికీ 43 వేలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరుద్యోగు లను మోసం చేశాయన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలని, టీఎస్ పీఎస్సీ బోర్డును రద్దు చేయాలన్నారు. తెలంగాణలో ఉద్యో గాలు లేవు కానీ ఒక్కో గ్రామంలో 8 బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రాయపర్తి

నేడు రాయపర్తి మండల కేంద్రంలో, కిష్టాపురం ఎక్స్ రోడ్డు వద్ద జరుగనున్న బి ఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనా సభలను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్ కార్యకర్తలను, ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళన సభ స్థలాన్ని పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆది నాయకత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆత్మీయసమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సభకు విచ్చేస్తున్నందున సభ పరిధిలోని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు.

ఈ సమావేశంలో మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, నాయకులు ఉస్మాన్, బందెలా బాలరాజు, వనజ రాణి, ధౌడిశెట్టి రామారావు, సుధాకర్, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, పూజారి సంతోష్, ఐత రవి, ఉబ్బని మధు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు : ఎస్ఐ పిట్టల తిరుపతి



నవతెలంగాణ-ఖానాపురం

మట్టిని అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ శివారులోని చెరువు మత్తడి ప్రదేశంలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న నారక్క పేట గ్రామవాసి చింత రంజిత్ ట్రాక్టర్ నెంబర్ టీఎస్24టీ 9751, అశోక్ నగర్ వాసి గోవింద్ రాంబాబు జెసిబిని నెంబర్ టీఎస్ 24బీ2037 అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నారని సమాచారంతో రెండు వాహనాలను సీజ్ చేసినట్టు ఎస్సై తెలిపారు.

సమసమాజ నిర్మాణానికి పోరాడిన పూలే జయంతి వేడుకలు









నవతెలంగాణ-గార్ల

మనువాద గులాంగిరిని రద్దు చేయడానికి ఆధునిక భారత దేశంలో తొట్టతొలుగా ఉద్యమించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని సీపీఎం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక పోలీసుస్టేషను సమీపంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహరాష్ట్రకు చెందిన పూలే వెనుకబడిన మాలి కులానికి చెందిన పూలే కుల కట్టుబాట్లు కారణంగా చిన్న నాటి నుండే అవమానాలు ఎదుర్కొన్నాడని బ్రాహ్మణ కులానికి చెందిన మిత్రుడు పెళ్ళికి హజరైన పూలే కులం పేరుతో గెంటివేయబడిన పూలే అవమానంతో కుల అధిపత్యాన్ని నిర్మూలించడానికి అవిశ్రాంత పోరాటం చేశారని చెప్పారు. మెజారిటీగా ఉన్న నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుండి విముక్తి చేయడంతో పాటు రైతులు, కూలీల హక్కుల కొరకు సంఘటిత పరిచారని అన్నారు. మెజారిటీ వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణచివేసిన స్వార్దపర వర్గాల దోపిడీని జీవితాంతం ఎదురించిన మహనీయులు పూలే అని ఆయన నడిపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు భూక్య హరి,వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, ఆర్.శ్రీను, నాగరాజు, బాల,ఎస్.వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వరావు, బి.లోకేశ్వరావు, సిహెచ్. ఎల్లయ్య,కార్యకర్తలు ఉన్నారు.

స్దానిక పోలీసు స్టేషను సమీపంలో పూలే దంపతుల విగ్రహాలకు సర్పంచ్ అజ్మీర బస్సీలాల్,ఎస్పైబానోత్ వెంకన్నలు పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్దానిక సిహెచ్‌సి హాస్పిటల్ సూపరింటెండెంట్ టి.రాజేష్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్, వైద్యులు హన్మంతు, పి.జ్యోతి వివిధ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్, జి.వెంకటరెడ్డి, వి.వెంకటే శ్వర్లు, బి.హరి,ఎల్లయ్య,బి.లోకేశ్వరావు, ఎ.రామకృష్ణ, బి.రవి, టి.కృష్ణ, దళిత బహుజన ఉద్యమ నాయకుడు వి.రాజశేఖర్ ఉన్నారు.

సిపియం అనుబంధ ప్రజా సంఘాల అధ్వర్యంలో...

సిపిఎం అనుబంధ ప్రజా సంఘాలు కెవిపిఎస్,ఐద్వా, తెలంగాణ గిరిజన సంఘం, వ్యకాస రైతు సంఘాల అధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు సిహెచ్. ఎల్లయ్య,ఎ.సత్యవతి, బి.హరినాయక్, వి.వెంకటేశ్వర్లు, బి.లోకేశ్వరావు, కె.బాల, డి.రాంబాబు తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధ్వర్యంలో...

పూలే జయంతి వేడుకలను బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధ్వర్యంలో వేరు వేరుగా నిర్వహించి పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, నాయకులు యం.గిరి, వి.వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, నాయకులు టి.కృష్ణ, కార్యకర్తలు ఉన్నారు.

మహబూబాబాద్ : విద్య ద్వారానే అణగారిన వర్గాల అబివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన మహనీయులు జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారమహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్‌లో గల పూలే విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, యాళ్ల మురళీధర్ రెడ్డి, గోగుల రాజు, చిట్యాల జనార్థన్, కౌన్సిలర్ యాళ్ల పుష్పలతా రెడ్డి, డౌలాగర్ శంకర్, జన్నుమహేందర్, కొంగ్రఎల్లయ్య,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అనగారిన వర్గాలలో అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు. మంగళవారం పేరుమాండ్ల జగన్నాథం భవన్ లో కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ టౌన్ కమిటీ కన్వీనర్ మంద విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించడం జరిగినది దీనిని ముఖ్య అతిది జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి మహనీయుడు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న కుమ్మరికుంట నాగన్న, వెంకటయ్య, బానోతు కిరణ్ కుమార్, రసాల ఏకాంతం, అంగిరేకుల నరేష్ పాల్గొన్నారు

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎనమాల కిరణ్ కుమార్,మందుల మహేందర్ హేమ నాయక్ భానోత్ వెంకన్న నాయక్ చేపూరి గణేష్ నాగెల్లి సురేష్ నరసింహారావు పాల్గొన్నారు.

జనగామ : మనువాద గులాంగిరీని రద్దు చేయడానికి ఆధునిక భారతదేశ చరిత్రలో తొట్టతొలిగా ఉద్యమించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలో పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సభను ఘనంగా ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మోకు కనకారెడ్డి మాట్లాడుతూ సామాజికంగా అణచివేసిన స్వార్థపరవర్గాల దోపిడీని జీవితాంతం వ్యతిరేకించి పోరాడిన మహానుభావుడు పూలే అని తెలిపారు. ఆయన నడిపిన పోరాటాల స్ఫూర్తిని నేటి తరానికి అందించే ఒక మహత్తర సాధనంగా ఆయన రచన "గులాంగిరీ" నేటికీ నిలిచి ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, పోత్కనూరి ఉపేందర్, సుంచు విజేందర్, భూక్యా చందునాయక్, ఆఫీస్ ఇంచార్జి బిట్ల గణేష్, పార్టీ నాయకులు కళ్యాణం లింగం, సాంబరాజు దుర్గాప్రసాద్, కళ్లెపు కుమార్, బాలు పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం పూలే జయంతి కార్యక్రమాలు సూర్యాపేట రోడ్డులోని కెమిస్ట్రీ భవన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా జీవించాలి ఉన్నత విలువలతో కలిగిన సమాజం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారని అందులో మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు చాలా గొప్పవి అని ఆయన చేసిన సంఘసంస్కరణలు చాలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పురపాలక సంఘం చైర్పర్సన్ పోగల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం, రెండో వార్డు కౌన్సిలర్ అనిత, వివిధ కుల సంఘాల నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సంస్కరణలు, చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు వేముల బాలరాజు, బాల్నే వెంకట మల్లయ్య గౌడ్, జిల్లేల గణేష్, నారోజు రామేశ్వర చారి, మేకపోతుల ఆంజనేయ గౌడ్, ఆలేటి సిద్ధిరాములు, నీలా సుధాకర్, పోతుల యాదగిరి, సోమేశ్వర్, బిసిసంక్షేమ అభివృద్ధి అధికారి బి.రవీందర్,జనగమ తహసిల్దార్ రవీందర్, వడ్లకొండ లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

తొర్రూరు : పూలే నేటి తరానికి ఆదర్శమూర్తి అని డివిజనల్ రెవెన్యూ అధికారి ఎల్ రమేష్, డి.ఎస్.పి రఘు అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం బస్టాండ్ సెంటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దళితరత్న కమిటీ కోఆర్డినేటర్ సోమవారపు ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో, డిఎస్పి రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో దళితరత్న గుండాల నరసయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఏ శ్రీనివాస్ రావు, డి.శంకర్, కో ఆప్షన్ సభ్యులు జలీల్, నాయకులు జయసింగ్, మురళీకృష్ణ, రాయశెట్టి వెంకన్న కిషన్ నాయక్, యాకేందర్ జలగం శేఖర్, కె.రమేష్ ప్రవీణ్ రాజ్, శ్రీనివాస్, బిందు శ్రీను, ఎం.ఆశయ్య, మురళి, రవీందర్ పాల్గొన్నారు.

పూలే ఆశయలను కొనసాగించాలని రాష్ట్ర కౌన్సిలర్ పి.వినోద్ రెడ్డి పిలుపునిచ్చారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక టిపిటిఎఫ్ భవన్ తొర్రూర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల నాయకుడు కొలుపుల శ్రీనివాస్, ఏర్పుల సైదులు గార్ల ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పి.వినోద్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలదండ వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ స్వామి, బి.యాకమధు, మాధవి, ప్రవీణ్ కుమార్, వనజ పాల్గొని నివాళులు అర్పించారు.

పూలే స్ఫూర్తితో మనువాద విద్య విధానాన్ని ప్రతిఘటించి కామన్‌స్కూల్ విద్యావిధానం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం పూలే జయంతిని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం, సిఐటియుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, సిఐటియు నాయకులు మార్క సాంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : దేశ స్వతంత్రానికి పూర్వమే బాలికల విద్యకు పెద్దపీట వేసి, సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని టిపిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన తన కార్యాలయంలో మంగళవారము పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అనుచరులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి, శ్రీనివాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని అమ్మాపురం బహుజన కుల సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు కొత్తూరు రమేష్, గౌడ పరపతి సహకార సంఘం అధ్యక్షులు మార్క శ్రీనివాస్ గౌడ్, గౌడ కులపెద్ద గట్టు నవీన్ కుమార్ గౌడ్, యాదవ సొసైటీ అధ్యక్షులు మద్దెల రాజు యాదవ్, పద్మశాలి సంఘం నాయకుడు గుండా సురేష్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకుడు జంపాల యాకయ్య, బహుజన సమాజ్ పార్టీ మండల నాయకులు డోనక ఐలయ్య, వార్డు సభ్యుడు కోటగిరి సంతోష్ గౌడ్, నవయుగ యూత్ అధ్యక్షులు మార్క ప్రకాష్ గౌడ్, ఉపాధ్యక్షుడు గుంటుక వెంకటేష్, జర్నలిస్టులు గూడెల్లి యాకయ్య, బూరుగు శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బూరుగు వీరేష్ గౌడ్, కోటగిరి కృష్ణమూర్తి గౌడ్,కోటగిరి రమేష్ అన్ని కుల సంఘాల పెద్దలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్ , సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినెని పాపారావు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి మోడెం వెంకటేశ్వర్లు, బొబ్బల యాకబ్ రెడ్డి, కోడిశాల వెంకన్న, సిఐటియు కార్యదర్శి జల్లె జయరాజు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్, ఎంపిటిసి సట్ల వెంకన్న బీసీ సంఘ నాయకులు సామల నర్సయ్య, కొలిపాక వెంకన్న రామడుగు శీను,బిఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సారయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, కేసముద్రం విలేజ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాసు శ్రీనాథ్, పట్టణ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీనివాస్, మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి నాగిల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మిట్టకడుపుల యాకయ్య, వేల్పుగొండ ఏలియా, మంద సాయిబాబా, వెంకన్న సుధాకర్, యాకస్వామి, ఆదామ్, లక్ష్మణ్, సాయిబాబా, శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, సారయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మారుతినేని పాపారావు ,బొబ్బాల యాకోబు రెడ్డి,మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, కోడిశాల వెంకన్న, నిరుడు జలంధర్ , సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో జ్యోతిరావు పూలే గద్దెదగ్గర మహనీయుని జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి,హెడ్మాస్టర్ కేదారి సార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాధాకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరాముల కనకయ్య, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి దుగ్యాని చంద్రయ్య, బోడికే చంద్రయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారి మహేష్, కంసాని ఎల్లారెడ్డి,గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం మండల నాయకులు గిరబోయిన బాల సిద్దులు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మల్యాల బాలు నరసయ్య, నీల పవన్, నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలికంటి శ్రీనివాస్, మేదరి మండల నాయకులు సంఘం పిల్లి ఆంజనేయులు, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు తేలుకంటి మురళి, వినోదు, కృష్ణమూర్తి, మల్యాల అఖిల్, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : ఆదిపత్య ధోరణికి వ్యతిరేకంగా పోరాడిన సామాజిక తత్వవేత్త, జ్యోతిరావు పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకమని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో...

పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్, ఎంపిటిసిలు బెల్లపు వెంకటస్వామి, గుర్రం రాజు, డైరెక్టర్ తోట సత్యం, ఆకారపు అశోక్, జ్యోతి రెడ్డి, పావని, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

సామాజిక విప్లవకారుడు జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ఉన్నత శ్రేణి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ డా. స్టీఫెన్, నల్ల రమేష్, విజయ్, చక్రపాణి, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

పూలే జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాదె శ్రీధర్ అధ్యక్షతన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి చాడ ఏలియ, నియోజకవర్గ కో ఇంచార్జీ మంద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : పూలే జయంతిని మంగళవారం స్థానిక వేజెల్ల సైదులు రావు భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం కోలగాని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, నాయకులు దాసరి రవి, పానుగంటి రాము, కంబాల ఐలయ్య, గుగులోతు ఝాన్సీ, ఆకుల వసంత, గోగ్గాల కష్ణకుమారి, జంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్, కొమిరి వెంకన్న, లంబాడి ఐక్యవేదిక మండల అధ్యక్షులు శ్రీను నాయక్, గౌని భాస్కర్, బావుసింగ్ నాయక్, రామగిరి ఉపేందర్, సురేష్ గౌడ్, పద్యి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని కొనియాడారు.

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్ల సమీపంలోని వడ్డెర కాలనీలోభారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినోత్సవ కార్యక్రమం బిజెపి ఓబీసీ మండల అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు సంపత్ పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు, భవానంద రెడ్డి, ఆంజనేయులు, జిల్లా కార్యదర్శిలు వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




దంతాలపల్లి : మండలంల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపటానికి తన జీవితాన్ని ద్వారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, గుగ్గిళ్ళ వీరభద్ర చారి, పాల్గొన్నారు.

పాలకుర్తి : జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గొప్ప విద్యావేత్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడని, కుల వివక్ష పై ఆనాడే పోరాటం చేసిన మహానుభావుడని అన్నారు.ఈ కార్యక్రమంలో తీగల దయాకర్, ఎదునూరి మదర్, డాక్టర్ మేడారపు సుధాకర్, భూమ రంగయ్య, చిక్కుడు రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు సంపత్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో పలు బీసీ సంఘాలు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గల అరోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఓబిసిసెల్ నాయకులు పులి గణేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక వర్గాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రామచంద్రం, గుమ్మడిరాజుల సాంబయ్య, ఏదునూరి మదర్, చిట్యాల సోమన్న, సుంకరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పాలకుర్తిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పెనుగొండ సోమేశ్వర్, దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్, సంపత్, మారం రవికుమార్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణపురంలో...

జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని లక్ష్మీనారాయణ పురం తో పాటు పలు గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

గూడూరు : గూడూరు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామయ్య హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, మండల కార్యదర్శి సుంస బాలయ్య, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు సోమరవి, ఉపాధ్యాయులు రాములు, అనిత కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ సుధాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే, అని ఆయన ఆశయాలను కొనసాగించాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ఆటవిక రాజ్యం ఏలుతున్న రోజుల్లో జ్యోతిరావుపూలే సమాజసేవ నా ధ్యేయం, సమసమాజ స్థాపన తన ఆశయమని ప్రకటించి, జ్యోతిరావుపూలే ఆయన సతీమణి సావిత్రీబాయిపూలే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సొంతంగా పాఠశాలలను నిర్వహించి, ఉచితంగా విద్యను అందించారని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే స్ఫూర్తితోనే ఈ రోజు బలహీన వర్గాల వారు రాజకీయంగా, ఆర్థిక రంగాల్లో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో త్వరలో మహాత్మ పూలే విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, జాటోత్ హేమాని, వార్డు సభ్యులు సమ్మయ్య, యూత్ నాయకులు చిలుక సిద్దు, ప్రశాంత్, కంటి వెలుగు సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.














నిరుద్యోగ మార్చ్ జయప్రదం చేయండి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 15వ తేదీన వరంగల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగ మార్చ్‌లో నిరుద్యోగ యువత, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మానుకోట జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ పిలుపు నిచ్చారు. తొర్రూరులో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అధ్యక్షతన నిరుద్యోగ మార్చ్ సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, మానుకోట జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ సర్కారు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, గత కొద్ది రోజులుగా వివిధ పరీక్షా పేపర్లు లీకేజీల పై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు బీజేపీ వరంగల్‌లో పదివేల మందితో మిలియన్ మార్చ్ తరహాలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కేసిఆర్ నిరుద్యోగ యువతకు3,016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని,ఇంటికో ఉద్యోగం అంటూ ఓట్లేయించుకొని ఇప్పటి వరకూ హామీ మరిచి పోయి తొమ్మిది ఏళ్ళు పూర్తయింది అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసిన విద్యార్థి, నిరుద్యోగ యువత భవిష్యత్తును బుగ్గి పాలు చేసిన కేసిఆర్ సర్కారు పతనం తథ్యం అని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, లేగా రాం మోహన్ రెడ్డి, పాకనాటి ధామోధర్ రెడ్డి, జిల్లా నాయకులు రంగు రాములు, రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, కొలుపుల శంకర్, కోటేశ్వర్, బొచ్చు సురేష్, సుధాకర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, సృజన్, జలగం రవి, వినయ్ కుమార్, విజయ్ కుమార్, గంధం రాజు, శివ, సురేష్, తళారి సోమయ్య, అభి, ఆనంద్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

నవతెలంగాణ-పెద్దవంగర

ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 163 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు రాసిన కేజీబీవీ పాఠశాల పదోతరగతి విద్యార్థులు తమ ఇళ్లకు తరలివెళ్లారు.

పీడిత జన బాంధవుడు జ్యోతిరావుపూలే









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏప్రిల్ 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియూ, ఆధ్వర్యంలో సామాజిక న్యాయ వార్షికోత్సవాల సందర్భంగా ఈరోజు హనుమకొండ చౌరస్తా లోని జీవన్ లాల్ కాంప్లెక్స్ యందు షాప్స్, షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్, సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు కార్మికులు ఘనంగా నివాళి అర్పించడం జరిగినది.అనంతరం సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ భారత జాతి పితా మోహన్దాస్ గాంధీ కన్నా ముందే మహాత్ముడిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ చే గురువుగా గుర్తింపు పొందిన జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొట్టమొదటి సామాజిక తత్వవేత్త కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణిచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మ స్థైర్యాన్ని అందించి బడుగు ప్రజలకు వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి పలు సమస్యలను పరిష్కరించిన మహనీయుడు పూలే గారు సామాజిక సాంఘిక సేవ , మహిళలకు కార్మిక పక్షపాతిగా దీనవుడిగా లింగ వివక్షతకు వ్యతిరేకంగా తన కొన ఊపిరి వరకు పోరాటం నిర్వహించిన మహనీయునికి మనందరం ఆయన జయంతిని జరుపుకోవాలని మనందరం ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అవుతుందని సారంగపాణి వారిని ద్వేషించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు గండు సత్యం, జి.శివ, జిల్లాజిల్లెల కష్ణమూర్తి, పిండి లక్ష్మణ్, ఐత లక్ష్మణ్, జి సతీష్, టి స్వాతి, ఎం శోభ, ఆర్ అనిత, మంజుల, వాణి, ఏ కవిత, డి కారుణ్య, కే అనిత తదిత కార్మికులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లా జేఏసీ న్యూ లయోలా హై స్కూల్ ,కుమార్ పల్లి మార్కెట్ ,హనుమకొండలో భారతదేశ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి తెలంగాణ తల్లి విగ్రహం మర్కజి స్కూల్ చత్రపతి శివాజీ మహారాజ్ మార్గ్ వద్ద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది . పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి తాడిశెట్టి క్రాంతి కుమార్ ఘనంగా నిర్వహించారు నివాళులర్పించడం జరిగింది. అనంతరం పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు విద్య గొప్పతనాన్ని దేశానికి తెలియజేసిన మహనీయులని వారిని నిరంతరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరి ఈ కార్యక్రమంలో తాడిశెట్టి రాజేశ్వరరావు , సాయిని నరేందర్ (బీసీ స్టడీ ఫోరమ్ ఫౌండర్) , లయన్ పద్మజ , సుప్రజా , తాడిశెట్టి కార్తీక్ (అభయహస్తం ఫౌండేషన్ ఫౌండర్), అడ్వకేట్ స్వామి, శ్రీనివాస్ సీపీఐ రవీందర్ , అమరేందర్, ముక్తార్, నబి, అన్వర్ , పోచాలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....

మహాత్మా జ్యోతిరావు పులే బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పులే జయంతి సందర్భంగా ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి గారు మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను సమాజం లోని ప్రతిఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, బంక సంపత్, కూర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

బహుజన్ సమాజ్‌పార్టీ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపూలే 197వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ ఈ దేశంలో బహుజన జాతులందరికి చదువులు నేర్పి విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడంలో అక్షరాన్ని ఆయుధంగా మలిచి శూద్రులకు అతిశూద్రులకు మహిళల జీవితాలలో అక్షర జ్యోతిని వెలిగించిన మహాయోధుడు, జ్ఞానానికి రూపకర్త జ్యోతిబాపూలే , అభాగ్యులకు ,వితంతువులకు జీవితాన్ని ఇచ్చిన జ్ఞానవం తుడు జ్యోతిబాపూలే ఈ సమాజాన్ని సమూలంగా మార్చి సమతా సమాజాన్ని నిర్మించడమే తన లక్ష్యంగా పెట్టుకొని సమాజాన్ని రాజకీయాల వైపు మలిచి బహుజన జాతులకు రాజ్యాధికారం రావాలని కలలుగన్న యోధుడు, మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలు నెరవేరాలంటే అది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ తెలంగాణలో జ్యోతిబాపూలే గారి ఆశయాలను మహనీయుల ఆశయాలను భుజాన ఎత్తుకొని వెళ్తున్నటువంటి వ్యక్తి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాత్రమే అని అన్నారు కాబట్టి బహుజన జాతులందరూ బీఎస్పీ వెంట కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఇన్చార్జి బొల్లంపల్లి సారయ్య, జోనల్ మహిళా కన్వీనర్ అడ్లూరి పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి మాదారపు రవి, చాతల్ల వేణుగోపాల్, బస్కే నాగరాజు, వేల్పుల రఘు బివిఎఫ్ కన్వీనర్ సోరుపాక అనిల్, హనుమకొండ సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

హన్మకొండ : విద్యతోనే సమ సామాజ అభివద్ధి సాధ్యం ఉంటుందని భావించిన మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల పై జరుగుతున్న దూరగతాలను ఎదుర్కొని సంస్కరిస్తూ సమాజానికి ఆదర్శ ప్రాయుడైనాడని, అతని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల ఉపాధ్యక్షులు కంచర్ల కుమరస్వామి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతి రావు పూలే 197 వ జయంతిని పురస్కరించుకుని 31 వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ లో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు అలకుంట్ల యకయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని , వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహెూన్నతమైనదన్నారు. విద్యతోనే సమానత్వం సాధించగలమన్న నమ్మకాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించారన్నారు. తొలుత తన ఇంటి నుండి విద్యకు బాటలు వేయాలని ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యా వంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయి చే విద్య నేర్పించారన్నారు. చరిత్రలో సావిత్రి బాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారన్నారు. ఈ సేవల ఫలితమే నేడు గురుకులాలు వెలిసాయని రాష్ట్రంలో 12 వేలకు పైగా బాలికలు విద్యానభ్యసించ గలుగుతున్నట్లు తెలిపారు. సుమారు 53 కు పైగా ఉపకులాలు ఆ మహాత్ముని ఆశయాల ఫలాలను పొందుతున్నారని, మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించే దిశగా ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున సమాజ ప్రక్షాళనకు కషిచేసిన మహనీయుల జన్మదినోత్సవాలను పండుగలా జరుపుకుంటునన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, రమేష్, విజయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో...

మంగళవారం మహాత్మ బాబు జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నేత భారత దేశ బహుజనుల పితామహుడు ఈ దేశ మూలవాసులకు అక్షర జ్ఞానాన్ని మొదటిసారి నేర్పించినటువంటి మహాత్మా జ్యోతి రావు పూలే గారికి 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన స్ఫూర్తితో ఎమ్మార్పీఎస్టీఎస్ ఆధ్వర్యంలో బహుజనులకు న్యాయం జరగడం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, దేవరకొండ సదానందం ,బొచ్చు మొగిలి ,జన్ను సంజీవ్ హనుమకొండ మండల అధ్యక్షులు మంద రాజశేఖర్ ,కాజీపేట మండల అధ్యక్షుడు కొడవటి తిరుపతి, తీగల సుధన్ అనపర్తి వెంకన్న, బండిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మహాత్మా జ్యోతి రావు పులే జయంతి, పురస్కరించుకొని మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ఎల్కతుర్తి మండల.మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గొర్రె మహేందర్ మాట్లాడతూ ,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను సమాజమలోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని, అన్నారు.సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామజిక అభివద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహత్ముని కషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర సభ్యులు ఉమ్మడి జిల్లాఇన్చార్జి చేరాలు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, మండల అధ్యక్షులు ఆర్యన్ రాజ్, దాట్ల నరేష్ ,శ్రీను, గోడిశాల వినయ్ గౌడ్, సాంబయ్య. జయంతి వర్ధంతి ల ఉత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : జ్యోతి రావు పూలే జయంతి ని పురస్కరించుకొని ఏప్రిల్ 11 మంగళవారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్ర పటానికి రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు డ్రగ్ ఇనస్పెక్టర్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నిపాలకవర్గ సభ్యులు మరియు డ్రగ్ ఇనస్పెక్టర్ లు ప్రారంభించారు. పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి' సమాజం లో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళలు అభ్యున్నతి కోసం చేసిన కషికి ఆయనకు మహాత్మా బిరుదు ఇచ్చారని రెడ్ క్రాస్ పాలకవర్గం తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇనస్పెక్టర్ మాట్లాడుతూ మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్, బొమ్మినేని పాపి రెడ్డి, పెద్ది వెంకటనారాయణ గౌడ్, సెంట్రల్ డ్రగ్ ఇనస్పెక్టర్ హైద్రాబాద్ డా. డి. శివదేవ్, డ్రగ్ ఇనస్పెక్టర్ హనుమకొండ జన్ను కిరణ్ కుమార్ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్11 న మంగళవారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే గారి 196 జయంతి పురస్కరించుకొని కాకతీయ న్యాయ కళాశాల విద్యార్థులు లా హాస్టల్లో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు వారు చేసిన సేవలను తలుచుకొని వారి జీవితము అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో హాస్టల్ కేర్ టేకర్ డి రాజు విద్యార్థులు జి ప్రభు చరణ్ ,ఎల్ రాము ,బి అజయ్ కుమార్, సిహెచ్ రాజు ,కే అంజిబాబు, ఏ నవీన్, ప్రశాంత్ ,గౌతం, మరి కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలంలోని ఊరుగొండలో అంబేద్కర్ యువజన సంఘం జన్ను వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 196 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, గ్రామ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి ,గండు సుదర్శన్ , రఘుపతి రెడ్డి , జన్ను సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మతోన్మాదాన్ని తిప్పికొట్టడమే మహాత్మాజ్యోతిబాపూలేకి నిజమైన నివాళి అని సీఐటీయూ మండల కన్వీనర్ పుల్ల అశోక్ అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహనీయుల వారోత్సవాలు తేది 6 నుండి 14వ తేదీ వరకు మహానీయుల వారోత్సవాల సందర్భంగా సీఐటీయూ హసన్‌పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హసన్‌పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ మాట్లాడుతూ బహుజన బతుకుల్లో వెలుగులు నింపడానికి తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప దంపతులు జ్యోతిరావుపూలే అని అన్నారు. ఆయన చేసిన సామాజిక విప్లవ ఉద్యమమే నేటి మన స్వేచ్ఛ బతుకులు అన్నారు. తరతరాలుగా మూఢ విశ్వాసాలతో అణచివేతకు గురవుతున్న వర్గాలకు కొండంత అండై నిలిచారన్నారు. కేవలం విద్య అనే విజ్ఞానం ద్వారానే సమాజంలో అంతరాలు తొలగిపోతాయన్నారు. పాఠశాలలు స్థాపించి మహిళలపై తీవ్రమైన కట్టుబాట్లతో వంటింటికి పరిమితం చేసే కట్టుబాట్లను తొలగించి అక్షర జ్ఞానాన్ని అందించారన్నారు. మహిళలు చైతన్యవంతమైతేనే సమాజం మరింత వేగంగా అభివద్ధి చెందుతుందని భావించి సమాజంలో అసమానతలు, సామాజిక వివక్ష పై అలుపెరగని పోరాటం చేసిన సామాజిక ఉద్యమ కారుడు జ్యోతిరావుపూలే అన్నారు. ఆయన కషి వల్లే నేడు మనం ఈ జ్ఞానాన్ని సమపార్జిస్తున్నామన్నారు. అంధకార జీవితాల్లో వెలుగులు నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. మీ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగడమే మేం మీకిచ్చే ఘన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర శ్రీధర్, వెంకన్న, చంద్రశేఖర్, శ్రీవాణి, సతీష్, వనజ, అనిఫా, అజీమా, సమ్మక్క, కుమార్, లత, మౌనిక, శ్రీనివాస్, రాజు, బాబు, కిరణ్, సౌరం మొగిలిం, శివ, పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ రాష్ట్ర కోకన్వీనర్ మౌనిక అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం సమీపంలోని గుడిసెవాసులు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిక ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించి మాట్లాడారు. గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, సమసమాజ స్థాపనకై అహర్నిశలు కషిచేసిన మహనీయులు పూలే అని అన్నారు. పూర్వకాలంలోనే అణగారిన వర్గాల ప్రజల కోసం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ దేశంలో పేదవారికి చదువు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పోతురాజు కరుణ, లంకదాసరి సుస్మిత, గోల్కొండ శివ, సముద్రాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పొలిటిక్స్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ధర్మసాగర్ విగ్రహల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా విగ్రహాలను ప్రారంభించుకోవడం జరిగింది. అనంతరం ఎస్సీ కమిటీ హాల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా బొడ్డు ప్రభుదాస్ సభ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖవక్తలు మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. ఎక్కడలేని విధంగా ధర్మసాగర్ గ్రామంలో ముగ్గురి మహనీయుల విగ్రహాలను నెలకొల్పడం గొప్ప విషయమని పొగిడారు.మహనీయుల విగ్రహాలకు దాతలైన కడియం శ్రీహరి, డాక్టర్ తాటికొండ రాజయ్య, ఆరూరి రమేష్, పసునూరి దయాకర్, మరికొంద పుర ప్రముఖులు ఉన్నారని,కొన్ని అకాల కారణాలవల్ల విగ్రహావిష్కరణలు ఆలస్యం కావడంతో వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించుకోకపోవడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారిని ఘనంగా ఆహ్వానించి సత్కరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. మహనీయుల విగ్రహాలను నెలకొల్పడంలోప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఉప సర్పంచ్ బొడ్డు అరుణ ఇమాన్, ఎంపీటీసీలు రొండి రాజు యాదవ్, కొలిపాక వరమాల, బొడ్డు శోభా సోమయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు జుబేదా లాల్ మొహమ్మద్, కొల్లిపాక రజిత రమేష్, గంగారపు అమత రావు, మాచర్ల మహేష్,నిమ్మ సుదర్శన్ రెడ్డి, నాగవేల్లి యుగంధర్, కూనూరు రాజు, గోవింద్ సాగర్, బొడ్డు వాసుదేవ్, బొడ్డు ప్రదీప్ కుమార్, గంగారపు శ్రీనివాస్, పొడి శెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం హనుమకొండ జిల్లా కార్యాలయంలో

ఎన్జీవోస్ కాలనీ : మంగళవారం రోజున రాంనగర్ లోని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూపూలే సామాజిక ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, బలహీన బడుగు వర్గాల అణగారిన కులాల ఆశాజ్యోతి అని కొనియాడారు. సమాజంలో అనిచి వేతకు, హిందూ మతంలోని దూరచాలరాకు వ్యతిరేకంగా సత్యశోధక సంస్థను" స్థాపించి దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప శక్తి అని అన్నారు. అంటరానితనానికి, వ్యతిరేకంగా మరియు స్త్రీలకు అందించాలని తన సతీమణి సావిత్రిబాయిపూలేకు విద్య నేర్పించి, మహిళలకు మొట్టమొదటి సారి విద్యావ్యాప్తికి, విశేష కషి చేసిన వ్యక్తి పూలే అని కొనియాడారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమయంలో వైస్ పై పడిన భర్తలు మరణించితే మహిళలు వితంతువుగా జీవితాంతం గడిపే పరిస్థితి వితంతు మహిళలకు పునర్వివాహం చేసి గొప్ప వైతాళికుడని ఆయన కొనియాడారు ఒంటరి మహిళలకు ఆశ్రమాలు ఏర్పాటు చేశాడు బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా తన జీవితాంతం చేసిన గొప్ప వ్యక్తి నేడు బిజెపి పూలే ఆశయాలకు విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన మండిపడ్డారు. పూలే ఆశయాల సాధన కోసం బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా కషి చేయడమే అయనకు ఇచ్చే ఘనమైన నివాళులని చక్రపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కల్లెపు వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు వంకుడోతూ వీరన్న, గొడుగు వెంకట్ నాయకులు బొంత కొమురల్లి, సారంగపాణి, చారీ, రాజుదేవ్, సమ్మయ్య రామ పాల్గొన్నారు.

పింగిలి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం రోజు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలే చేసిన సేవలను కొనియాడారు స్త్రీ విద్య కోసం బాలికల పాఠశాలలో స్థాపించి కుల వ్యవస్థను నిరసిస్తూ సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి సమాజంలోని అట్టడుగు బడుగు బలహీనవర్గాలలో చైతన్యాన్ని నింపారని తెలిపారు పూలే పోరాటాల ఫలితంగానే నేడు బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు అందుతున్నాయని నేటితరం పూలే ఆశయాలను కొనసాగించాలని కోరారు. చరిత్ర విభాగాధిపతి డాక్టర్ బి సుమలత మాట్లాడుతూ పూలే గులాంగిరి అని పుస్తకాన్ని రచించి వలసవాదం బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో విద్య సాంస్కృతిక చైతన్యాన్ని నింపారని తెలిపారు యువతరం పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక రుగ్మతలని తరిమికొట్టాలని సూచించారుజ్యోతిరావు పూలే సామాజిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి రామకష్ణారెడ్డి ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి పార్వతి అధ్యాపకులు విజయ రాధిక లలిత కుమారస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





























ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి









నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలోనే సమానత్వం కోసం సామాజిక న్యాయం కోసం కుల వ్యవస్థకు వ్యతిరేక పోరాటం సాగించి తన జీవితాన్ని ధారపోసిన గొప్ప సామాజిక తత్వవేత్త అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే అని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు అన్నారు. వరంగల్ జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఉర్సు గుట్టలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎం సాగర్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక ఉద్యమ వారోత్సవాలు జరపాలని సిఐటియు పిలుపునిచ్చింది అందులో భాగంగానే ఈరోజున మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము అని అన్నారు.ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా వర్ణాలింగ వ్యవస్థకు దళిత గిరిజన అభ్యున్నత ధ్యేయంగా పూలే కార్యాచరణ చేపట్టారు దేశంలోనే స్త్రీలు బహుజనులు ఉద్యమించేలా కార్యాచరణ పులిగోల్పారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాకు గురువు పూలే అని ప్రకటించారనీ గుర్తు చేశారు.గులాం గిరికి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమానత్వం రావాలని అనేక రకాల పోరాటం చేసిన మహా నాయకుడు పూలే అని అన్నారు. మొట్టమొదటిసారిగా దేశంలోనే విద్య నేర్పించిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఇప్పటికీ భారతదేశంలో కుల వ్యవస్థ అంటరానితనము సమానత్వం లేని వ్యత్యాసాలు కొనసాగుతున్నాయనీ వీటన్నిటిని ప్రజల్లోకి కార్మిక వర్గాల్లోకి తీసుకెళ్లి పూలే అంబేద్కర్ బి టి రణదీవే ఆశయాలను ముందుకు తీసుకుపోయేలాగా ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ రోజున సామాజిక ఉద్యమ నిధిని కూడా 4.750 రూపాయలు రాష్ట్ర కేంద్రానికి అందజేయడం జరిగిందనీ అన్నారు.

సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ సామాజిక వారోత్సవాలను ఏప్రిల్ 6 నుండి 14 వరకు బీటీ రణదీవే పూలే అంబేద్కర్ జయంతి లను జరపాలని అనుకోవడం జరిగిందనీ అందులో భా గంగా వరంగల్ జిల్లాలో 13న సామాజిక ఉద్యమం లో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ఎంజిఎం సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు టెన్ కే వాక్ చేయాల నేది జరిగిందనీ కావున సిఐటియు కార్యకర్తలు పెద్ద మొత్తంలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియూ నాయకులు ఎండి మహబూబ్ పాషా, మీర్ షాజియా, రాధిక, గుణాల ప్రభాకర్, ఉపేందర్, అప్పాజీ, వాణి, మాదాసు దివ్య, రవీందర్ ,మహేష్, జుబేదా, ఇస్మాయిల్, యాకుబ్ పాషా, కిరణ్, పెంటయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : విద్య ద్వారానే సామాజిక అసమానతలు దూరం చేయవచ్చు అని చెప్పి స్త్రీలకు విద్య నేర్పిన మొదటి గురువు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమం లో ఎంపీపీ మాట్లాడుతూ స్త్రీలకు మొదటి పాఠశాల స్థాపించి విద్య నేర్పిన మహా యోధుడు, వితంతువులకు పునర్వివాహాలు చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. విద్యార్థులు,యువత, నాయకులు జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, గోనెల నరహరి, నాగేల్లి శ్రీనివాస్, పాండవుల రాంబాబు, తడుక అశోక్, బట్టు సాంబయ్య మైలగాని భాస్కర్, ఎండి నన్నేసాహెబ్, పోలేటి సాగర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం కోశాధికారి కొంగర విజయ్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు నాలుక ప్రతాప్, మగ్గం సుమన్, సంపత్, నరసింహ, ఐలమల్లు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుభాషిని దేవి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, ఎండి వలి హైదర్, మార్కండేయ, కట్టయ్య, రాజు, రియాజ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కులమతాలకు వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే కృషి మరువలేనిదని ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను కొనసాగించాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నీరుకుళ్ల గ్రామంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.మేడ ప్రవీణ్ మాట్లాడుతూ వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే అని అన్నారు.విద్యతోనే సామజిక అభివద్ధి సాధ్యమని,ఆయన చూపిన బాటలోనే అందరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి కక్కెర్ల రాధికరాజు,ఎంపీఓ చేతన్ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్,రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు ఉడుత మహేందర్,పాక్స్ డైరెక్టర్ రాజేందర్,కార్యదర్శి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : మహాత్మ జ్యోతిరామ్ పూలే ఆశయ సాధనకై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరామ్ పూలే 196 జయంతి నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ జ్యోతి రామ్ పూలే వంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన హక్కులను నేటి పాలకులు మేజార్టీ ప్రజలకు దక్కకుండా అణిచి వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి, పట్టణ నాయకులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, ఏనుగుతల నరేష్, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, ఉదయగిరి నాగమణి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆచర్య డిగ్రీ, పీజీ కళాశాలలో పూలే జయంతి

పట్టణంలోని ఆచర్య డిగ్రీ, పీజీ కళాశాలలో మహాత్మ జ్యోతిరామ్ పూలే 196వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పట్టానికి ప్రిన్సిపాల్ జీజుల సాగర్ పూల మాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సాగర్ మాటాడుతూ జ్యోతిరామ్ పూలే గొప్ప సంఘ సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా అణగారిన ప్రజలను ఏకం చేయడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మొద్దు సారంగం, అధ్యాపకులు రాంకిషోర్, నూతన్, అశోక్, జావీద్, సుమన్, వినోద్, శివ ప్రసాద్, నాగరాజు, సాంబరాజు, సర్వేషం, సునిత, సౌజన్య పల్లవి పాల్గొన్నారు.

ఏబీఎస్ఎఫ్, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఎబీఎస్ఎఫ్, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రామ్ పూలే 196వ జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కేసీఆర్ పబ్లిక్(న్యూ అబ్యాస్ స్కూల్) ఆవరణంలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మొగిళిచర్ల సందీప్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పూలే అనేక సామాజిక ఉద్యమాలు చేపట్టారన్నారు. తన భార్యకు విద్యను బోధించి గ్రామీణ ప్రాంతాల్లో నిమ్న జాతి మహిళలకు విద్యను నేర్పించిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వినోద్, శ్రీను, ప్రశాంత్, ప్రమోద్, రవీందర్, కష్ణకర్, విష్ణు, ప్రసాద్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల : మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యశోధక సామాజ వ్యవస్థాపకులు, ఇల్లాల చదువు ఇంటికి వెలుగు అని సామాజిక భావనను పెంపొందించిన దార్శనీకుడని అన్నారు. సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలని, స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి, దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు అని కొనియాడారు. భావితరాలకూ స్ఫూర్తినిచ్చిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతి రావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు దామర మొగిలి, అడపా రాము, పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, మండల ముఖ్యనాయకులు పావుశెట్టి వెంకన్న, బండి శ్రీధర్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

నడికూడ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు మహాత్ములకే మహాత్ముడు మహాత్మా జ్యోతిబా పూలే 196 జయంతిని పురస్కరించుకొని నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ 1824 -1890 సం వరకు తన జీవితకాలంలో ఈ దేశానికి ఎన్నో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి, కార్యదర్శి మౌనిక, ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజంలో హెచ్చు తగ్గులను రూపుమాపడానికి ఆయన చేసిన చిరస్మరణీయ ఘటనలను గుర్తుకు చేసుకొని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, దళిత రత్న అవార్డు గ్రహీత ఐత మల్లేష్, మాజీ సర్పంచ్ గుగులోత్ జేతురాం, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, చందు రాము యాదవ్, గారె వెంకన్న, బానోతు లాలు, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : సామాజిక విప్లవకారుడు, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో మనువాద విద్య విధానాన్ని ప్రతిఘటించాలని కామన్ స్కూల్ విద్యావిధానం కోసం కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ పిలుపునిచ్చారు. జోతిభా పూలే 197వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నేటి సమాజంలో ఉన్నటువంటి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు.అలాగే బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పూజారి లేకుండా పెళ్లిళ్ల చేశారని అన్నారు. నేడు భారత రాజ్యాంగాన్ని మార్చాలని మనుధర్మాన్ని అమలు చేయాలని పాలకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తి తో ఏప్రిల్ 15నుండి30వరకు పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో కేవిపిఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు, దూడయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గుండేటిబాబు అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బాబు తో పాటు పలువురు పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సామాజిక ఉద్యమకారుడు, గొప్పసంఘసంస్కర్త, సామాజిక తత్వ వేత్త, విద్యతోనే సామాజిక అభివద్ధి సాధ్యమని ఆయన చూపిన బాటలోనే బడుగులు నడవాలని,కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆగపాటి రాజు, లవ్ కుమార్, మునుకుంట్ల మోహన్, సీసీ రాజయ్య, పులిరాజశేఖర్, పిసి కుమార్ రైటర్, మెట్టుపల్లి ఏలియా, ప్రవీణ్, బాబు, కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఒంటరి రాములు ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రి సాగర్, మండల బీసీ సంఘం నాయకుడు కోనాపురం ఉప సర్పంచ్ నరసింహ రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జన్ను రవి లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎద్ల రమేష్ శీరంశెట్టి రాజేందర్ ,మైదం దిలీప్ కుమార్, గాదె బాబు లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సంపేట : మహాత్మ జ్యోతిభా పూలే ఆశయ సాధనకై ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు ఏకం కావాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, కోకన్వీనర్ కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఎదుట ప్రధాన రహదారిపై దళత ప్రజా సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిభా పూలే 196వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ పీ.గోపాల్ ముఖ్య అతిదులుగా హాజరైయ్యారు. పూలమాల వేసి నివాళ్లర్పించారు. బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ప్రణయదీప్ మాట్లాడుతూ భారత దేశానికి మొట్టమొదటి సామాజిక సంస్కరణ ఉద్యమ నాయకుడిగా జ్యోతిభా పూలే సమాజంలోని రుగ్మతలైన అంటరానితనం, బాల్య వివాహాలు, శ్రమ దోపిడి, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. పూలే రచించిన 'గులాంగిరి' పుస్తకం అట్టడుగు పేద వర్గాల హక్కుల అణిచివేతకు గురైతున్నాయో తెలిజెప్పి మేల్కొల్పారని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకై ఏకం అయి అట్టడుగు వార్గల అభ్యున్నతికి ఉద్యమించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జ్యోతిభా పూలేకు భారత రత్న ప్రకటించి సముచితమైన గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. పట్టణంలో జ్యోతి భా పూలే వచ్చే జయంతి నాటికి పూలే దంపతుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల జేఏసీ కోకన్వీర్‌లు గుంటి వీర ప్రకాష్, కోట డేవిడ్, మైసి శోభన్, కల్లెపెల్లి సురేష్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, ఎండీ.పాషా, గంప సునీత, గ్రంధాల సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, జేఏసీ సలహాదారులు గంజి లక్ష్మీనారాయయణ, బోయిన నారాయణ, కోకన్వీనర్‌లు తడుగుల విజయ్, మాదాసి సదానందం, కొమ్ముల నవీన్, పడిశాల స్వామి, యాకూబ్, ఇస్రం కుమార్, అంబటి రాజేందర్, స్వేరో నాయకులు చింత సదానందం, ప్రజాసంఘాల ఇసాక్, కొలువుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : దేశంలోని అట్టడుగు వర్గాల సామాజిక అభివద్ధికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ అన్నారు. మంగళవారం దేశాయిపేటలో జరిగిన మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ కవిత పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలను విద్యావంతులను చేసేందుకు, నాడు సమాజంలో నెలకొన్న మూఢత్వాలను నిరోధించేందుకు పూలే ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎం) నాయకుడు అక్కెనపల్లి యాదగిరి స్వర్ణ భారతి అధ్యక్షురాలు పాలడుగుల నిర్మల సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, సేవ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉష భాస్కర్, చింతం భాస్కర్, విప్ప సుధాకర్, ప్రసంగి, బాషా, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : సమాజంలో పేరుకుపోయిన మూఢవిశ్వా సాలకు, అజ్ఞానానికి కారణమైన బ్రాహ్మణాధిక్యతను కూకటివేళ్ళతో పెకిలించాలంటే విద్యయే సరైన మార్గం అని నిర్ణయించుకున్నా పూలే విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలన్న ఆశయంతో అణగారినవర్గాల జీవితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచారు అని అంబెద్కరిజం జేఏసీ కన్వీనర్ తుమ్మల శ్రీధర్ తెలిపారు. మంగళవారం అంబెద్కరిజం జేఏసీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్.అంబెద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబెద్కరిజం జేఏసీ నాయకులు ముందుగా పులే చిత్రపటానికి, అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 19వ శతాబ్దం నాటి కాలంలోనే క్రియాశీలక సామాజిక ఆలోచనపరులు . అక్షరాలను ఆయుధంగా చేసుకొని సమాజంలోని అణగారిన వర్గాలైన గ్రామస్థులు, రైతులు, కార్మికులు, మహిళలకు మానవ హక్కులను కల్పించడం కోసం జీవితమంతా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఐత పోలీసు ఎల్లయ్య, తుమ్మల రమేష్‌బాబు, గడ్డం కుమారస్వామి, మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్, డాక్టర్ తుమ్మల కుమారస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

జక్కలొద్దీలో ఘనంగా పూలే జయంతి...

మట్టెవాడ : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికై వారి విద్యాభివద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్ అన్నారు. రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు అధ్యక్షతనలో మంగళవారం రాత్రి జక్కలొద్దిలో నివసిస్తున్న గుడిసె వాసులతో పూలే 196 జయంతి నీ ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అదితిగా పాల్గొని పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నీవలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దసరాపు అనీల్, శాఖ కార్యదర్శులు బుక్య విజయ్ నాయక్, బాధవత్ రవి ,అల్లాడి యాకయ్య, లక్ష్మణ్, భారత్, కొత్తూరు అనిల్, కొత్తూరు రాజు, శ్యామ్ ,శ్రీకాంత్ ,వెంకటేశ్వర్లు, క్రాంతి, బక్కి శివ, రఘుపతి, మైరునిస్సా ,రేవతి ,రాధిక, వెలుగు ,మాధవి ,పెద్ద లావణ్య, స్వప్న, రవళి ,అమల, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

















ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతున్న ప్రభుత్వం

ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్ పర్సన్‌గా చేసిన అభివృద్ధి శూన్యం

వ్యక్తిగత విమర్శలు కాదు రాజకీయ విమర్శలు చేస్తే కేసులు పెడతారా

ప్రాణం పోయే వరకు ప్రజల పక్షాన పోరాడుతా

టిపిసిసి సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట

పేదల భూములను కాజేసావని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి సవాలు విసిరితే, పోలీసులతో తనను గృహనిర్బంధం చేశారని, ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు కాకుండా రాజకీయాలు విమర్శలు చేస్తే తనపై కేసులు పెడుతూ ప్రజాస్వామ్య విలువలను బిఆర్ఎస్ ప్రభుత్వం మంటగల్పుతోందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. శాయంపేట మండల కేంద్రంలో మంగళవారం హాత్‌సేహాత్ జోడు పాదయాత్ర పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన కొనసాగగా ముఖ్యఅతిథిగా సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఆయనకు మహిళలు మంగళహారతులతో, కోలాటాల తో, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లను వివరించారు.





అనంతరం రోడ్ షోలో మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యేగా, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్‌గా గండ్ర దంపతులు ఉన్నప్పటికీ నియోజక వర్గంలో మండలంలో జరిగిన అభివద్ధి శూన్యం అని అన్నారు. మాందారి పేట నుండి శాయంపేట వరకు రోడ్డు పనులు చేపట్టకపోవడంతో తాను పాదయాత్ర చేపట్టగా రోడ్డు పనులు చేశారని అన్నారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తన వద్ద విచ్చలవిడిగా డబ్బు ఉందని అధికార దాహంతో, అందరిని కొంటానని ధీమాతో ఉన్నారని, డబ్బుల తో ఓటర్లను కొనలేరన్నారు. పత్తిపాకలో ఎమ్మెల్యేను రాజకీయ విమర్శలు చేస్తే తనపై పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారని, 100 కేసులు పెట్టిన తాను భయపడేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుండి అలుపెరగని పోరాటం చేశానని, అవినీతిపరుల బండారం బయట పెట్టడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబాసి కష్ణమూర్తి, చిందం రవి, మారపల్లి రవీందర్, చింతల భాస్కర్, రవిపాల్,